ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 01 సంచిక -339 పేజీలు - 08 వెల - 06/- శుక్రవారం14 మార్చి 2025

# ప్రతి ఇంటిలో సౌర వెలుగులు



## వచ్చే నాలుగేళ్లు విద్యుత్ చార్జీలు పెంచం

## అసెంబ్లీలో సీఎం చంద్రబాబు స్పష్టీకరణ

- గత ఐదేళ్లూ కమీషన్ల కోసమే విద్యుత్ కొనుగోళ్లు
- ఆ భారం ప్రజలపై వేసి భారీగా బాదుడు
- వివిధ చార్జీల పేరిట 32 వేల కోట్ల వడ్డింపు
- ప్రాజెక్టుల జాప్యం, అనాలోచిత నిర్ణయాలు..
- తొమ్మిది నెలల్లోనే పరిస్థితిని గాడిన పెట్టాం
- యూనిట్ ధర 5.16 నుంచి 4.80కు తెస్తాం
- ఇంధన రంగంలోకి రానున్న 10 లక్షల కోట్లు

**యూనిట్ ధర 5.16 నుంచి 4.80కు తెస్తాం**



**అమరావతి, మార్చి 13:-(రిపబ్లిక్ న్యూస్)** రాష్ట్రంలో విద్యుత్ రంగానికి గత ఐదేళ్లలో చీకట్లు ముసిరాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. తాము తొమ్మిది నెలల్లోనే పరిస్థితిని గాడిన పెట్టామని, ప్రతి ఇంటి నుంచీ విద్యుత్ ఉత్పత్తి చేసి ప్రజలకు ఆదాయ వనరుగా మార్చనున్నామని తెలిపారు. గురువారం శాసనసభలో విద్యుత్ రంగంపై జరిగిన లఘు చర్చలో చంద్రబాబు ప్రసంగించారు. “గత వైసీపీ ప్రభుత్వ తప్పుడు నిర్ణయాలు, ఒక వ్యక్తి(జగన్) మూర?పు చర్యల వల్ల రాష్ట్ర విద్యుత్ రంగంపై వేల కోట్ల రూపాయల భారం పడింది. ప్రజలు విద్యుత్ బిల్లులు ముట్టుకుంటే షాక్ కొట్టేలా తొమ్మిది సార్లు ధరలు పెంచిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కింది.
మిగతాది 2లో...



# తెలంగాణలో భారత్ సమ్మిట్

## ఒబామా లాంటి ప్రముఖుల హాజరు
## 60దేశాల ప్రతినిధులకు ఆహ్వానం
## కేంద్రాన్ని అనుమతి కోరాం: రేవంత్ రెడ్డి

**న్యూఢిల్లీ,మార్చి 13:-(రిపబ్లిక్ న్యూస్):** తెలంగాణలో 'భారత్ సమ్మిట్' పేరిట ఓ కార్యక్రమం నిర్వహిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సుమారు 60 దేశాల నుంచి ప్రతినిధులను ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ సమ్మిట్‌కు అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా తదితరులు హాజరయ్యే అవకాశముందని చెప్పారు. భారత్ సమ్మిట్‌కు కేంద్ర ప్రభుత్వం క్లియరెన్స్ ఇవ్వాల్సి ఉంటుందని.. ఆ విషయంపైనే విదేశాంగ మంత్రి జైశంకర్‌ను కలుస్తున్నట్లు సీఎం తెలిపారు. రాష్ట్రంలో 'మిస్ వరల్డ్' పోటీలు జరగనున్నాయని.. నెలరోజుల పాటు దీనికి సంబంధించిన కార్యక్రమాలు ఉంటాయన్నారు. మిగతాది 2లో...

# ఆర్‌వోఆర్ సవరణ బిల్లుకు

## శాసనసభ ఆమోదం



**అమరావతి, మార్చి 13:-(రిపబ్లిక్ న్యూస్)** ఆంధ్రప్రదేశ్ భూ హక్కులు, పట్టాదారు పాస్‌పుస్తకాల సవరణ బిల్లు-2025కు శాసనసభ ఆమోదం తెలిపింది. అప్పిలేట్ అధికారాలను డీఆర్‌వోల నుంచి ఆర్డీవోలకు బదిలీ చేస్తూ ప్రతిపాదించిన ఈ ఆర్‌వోఆర్ చట్ట సవరణ బిల్లును రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ గురువారం శాసనసభలో ప్రవేశపెట్టగా.. దీనిపై ఎలాంటి చర్చ లేకుండానే సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది.

# 2 లక్షల మందికి మైక్రోసాఫ్ట్ శిక్షణ

## మంత్రి లోకేశ్ సమక్షంలో మైక్రోసాఫ్ట్‌తో ఎస్‌డీసీ ఒప్పందం



**అమరావతి,మార్చి 13:-(రిపబ్లిక్ న్యూస్)** కృత్రిమ మేధ(ఏఐ) నైపుణ్యాభివృద్ధిలో రెండు లక్షల మంది యువతకు ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎస్‌డీసీ) ద్వారా మైక్రోసాఫ్ట్ సంస్థ శిక్షణ ఇవ్వనుంది. గురువారం వెలగపూడి సచివాలయంలో మంత్రి లోకేశ్ సమక్షంలో మైక్రోసాఫ్ట్, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థల మధ్య ఈ మేరకు అవగాహన ఒప్పందం కుదిరింది. వృత్తి విద్య, ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులు, యువతలో ఏఐ, అధునాతన సాంకేతిక పరిజ్ఞానంలో ప్రాథమిక నైపుణ్యాలను పెంపొందించి... రాష్ట్రంలో ఐటీ ఆధారిత, ఇతర పరిశ్రమలకు అవసరమైన సిబ్బందిని తయారు చేయడం ఈ ఒప్పందం ముఖ్య ఉద్దేశమని అధికారులు వివరించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ... అంతర్జాతీయంగా ఏఐ, అధునాతన టెక్నాలజీల్లో వస్తున్న అవకాశాలను అందిపుచ్చుకొని ఉద్యోగావకాశాలను దక్కించుకునేలా మైక్రోసాఫ్ట్ శిక్షణ ఇస్తుందన్నారు. రాష్ట్రంలో 50శాతం గ్రామీణ ఇంజనీరింగ్ కళాశాలల్లో 500 మంది అధ్యాపకులు, పది వేల మంది ఇంజనీరింగ్ విద్యార్థులకు ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్‌పై మైక్రోసాఫ్ట్ శిక్షణ ఇస్తుందన్నారు. మిగతాది 2లో...



## రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా

# కూటమి పాలన

## గవర్నర్ జోక్యం చేసుకుని చర్యలు తీసుకోవాలి

## గవర్నర్ నజీర్‌ను కలిసి విన్నవించిన వైకాపా నేతలు

**విజయవాడ,మార్చి 13:-(రిపబ్లిక్ న్యూస్)** రాష్ట్రంలో రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా కూటమి పాలన సాగుతున్న నేపథ్యంలో తక్షణం గవర్నర్ జోక్యం చేసుకోవాలని వైకాపా కోరింది. ఈ మేరకు రాష్ట్రంలో నెలకొన్న తాజా పరిణామాలపై రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను వైఎస్సార్‌సీపీ ప్రతినిధి బృందం రాజ్‌భవన్‌లో కలిసి వినతిపత్రం సమర్పించింది. అనంతరం రాజ్‌భవన్ బయట పలువురు మాజీ మంత్రులు, వైఎస్సార్‌సీపీ నేతలతో కలిసి శాసనమండలి ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడారు. మిగతాది 2లో...

# నేడు జనసేన విజయకేతన సభ

## భారీగా ఏర్పాట్లు చేసిన పార్టీనేతలు

### దగ్గరుండి పర్యవేక్షించిన మంత్రి నాదెండ్ల




**కాకినాడ,మార్చి 13:-(రిపబ్లిక్ న్యూస్)**జనసేన 12వ ఆవిర్భావ దినోత్సవ సభను శుక్రవారం పిఠాపురంలో జరుగనుంది. దీనికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. అంచనాలకు మించి విజయవంతం చేసేందుకు ఆ పార్టీ ఎక్కడికక్కడ పక్కా ఏర్పాట్లు చేసారు. పిఠాపురం నియోజకవర్గంలోని చిత్రాడలోని ఓ ప్రైవేటు లేఅవుట్‌లో రెండు లక్షల మంది కూర్చునేలా ఏర్పాట్లు సిద్ధంచేస్తోంది. రాష్ట్రంతోపాటు తెలంగాణ, బెంగళూరు, చెన్నై తదితర రాష్ట్రాల నుంచి లక్షల మంది సభకు వస్తారని అంచనా. దీంతో స్వయంగా మంత్రి నాదెండ్ల మనోహర్ కాకినాడ లోనే మకాం వేసి ఏర్పాట్లు పర్యవేక్షించారు. సభకు వచ్చే వీరికి ఎక్కడా ఏ ఇబ్బంది ఎదురు కాకుండా వేలాదిమంది పోలీసులు, అంబులెన్స్‌లు, భోజన వసతి కల్పిస్తున్నారు. మిగతాది 2లో...



# నాగబాబు, బీద రవిచంద్ర సహా ఎమ్మెల్సీలుగా ఐదుగురు ఏకగ్రీవం

### టీడీపీ నుండి ముగ్గురు నామినేషన్లు
### బీజేపీ నుండి సోము వీర్రాజు, జనసేన నుండి నాగబాబు నామినేషన్లు
### ఏకగ్రీవమైనట్లు ప్రకటించిన రిటర్నింగ్ అధికారి

**మార్చి 13:-(రిపబ్లిక్ న్యూస్)** ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు ఐదు నామినేషన్లు మాత్రమే దాఖలు కావడంతో ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు సాయంత్రంతో ముగిసింది. టీడీపీ నుండి ముగ్గురు, జనసేన, బీజేపీ నుండి ఒక్కొక్కరు చొప్పున నామినేషన్లు దాఖలు చేశారు. మిగతాది 2లో...

## వర్సిటీల్లో తప్పు చేయాలంటే

# భయం పుట్టాలి

## ఆంధ్రావర్సిటీ అక్రమాలపై విచారణకు ఆదేశించాం

### అసెంబ్లీలో గత విసి అక్రమాలపై సభ్యులు ప్రశ్నలు

### పూర్తిస్థాయి విచారణ చేపట్టామని లోకేశ్



2లో

# నేడు జనసేన విజయకేతన సభ

(మొదటి పేజి తరువాయి)
ఉమ్మ డి తూర్పుగోదావరి జిల్లా రాజకీయంగా సెంటిమెంట్‌గా మారిన నేపథ్యంలో ఇక్కడి నుంచే తన విజయకేతన సభను నిర్వహించాలని నిర్ణయించింది. దీంతో పవన్ సైతం సభావేదికకు విజయకేతన సభ అని స్వయంగా నామకరణం చేశారు. అలాగే సభకు మూడు ప్రవేశ ద్వారా లు ఏర్పాటుచేయగా, వాటికి పిఠాపురం రాజా శ్రీరాజా సూర్యారావు బహుదూర్, విద్యాదాత మల్లాడి సత్యలింగం నాయకర్, అపర అన్న పూర్ణ డొక్కా సీతమ్మల పేర్లు పెట్టడం ద్వారా ఉమ్మడి జిల్లాకు తగిన ప్రాధాన్యం కల్పించారు. రాజకీయంగా ఇన్నేళ్లల్లో ఎన్నో ఆటుపోట్లను చూసిన జనసేనకు 2024 ఎన్నికలు కనివినీ ఎరుగని విజయాన్ని కట్టబెట్టడం, తొలిసారి అధికారంలోకి రావడంతో సాకారమైన కలను అచ్చొచ్చిన గోదావరి జిల్లా నుంచే పంచుకోవాలనే ఉద్దేశంతో ఇక్కడే సభ నిర్వహిస్తున్నారు. దీంతో ఇప్పుడు రాష్ట్రంలో అందరి దృష్టి పిఠాపురంపైనే పడింది. తనకు రాజకీయంగా అండగా నిలబడుతోన్న గోదావరి జిల్లాలోని పిఠాపురం నుంచే 2024లో బరిలోకి దిగారు. అఖండ మెజార్టీతో విజయం సాధించి తొలి సారి ఎమ్మెల్యేగా గెలిచి డిప్యూటీ సీఎం అయ్యా రు. ఈ నేపథ్యంలో రాజకీయంగా తిరుగులేని విజయం సాధించిపెట్టడంతో గోదావరి జిల్లా పై మరింత ప్రేమతో ఇక్కడి నుంచే తన విజయ ప్రస్థానం పంచుకోవాలని పవన్ భావిస్తు న్నారు. అటు సభలో



పిఠాపురంలో తనను గెలి పించిన ప్రజలకు పవన్ ధన్యవాదాలు తెలప నున్నారు. మరోపక్క సభ సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభం కానుంది. మొత్తం ఐదు గంటలపాటు కార్యక్రమాలు నిర్వహిస్తారు. పవన్‌కల్యాణ్ ప్రసంగంతో సభ ముగుస్తుంది. జనసేన పార్టీ పుట్టిందే ప్రజాసమస్యలపై పోరుకోసం. పార్టీ ఆవిర్భావం నుంచి అధికారంలోకి వచ్చిన వరకు ఇన్నేళ్లలో ఎన్నో సమ స్యలపై జనంకోసం జనసేన పోరాటాలు చేసింది. స్వయంగా పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ అనేక సమస్యలపై పోరాటాలను తూర్పు గోదావరి జిల్లా నుంచే ప్రారంబించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అరాచకాలు, అక్ర మాలపై ప్రత్యక్షంగాను, పరోక్షంగాను కదిలి అప్పటి సర్కారు వెన్నులో వణుకు పుట్టించారు. దీంతో జనం తమ సమస్యల కోసం ఎన్నోసార్లు జనసేనవైపు చూశారు. ప్రజల కోసం ప్రభుత్వాలపై ఎంత వరకు అయినా పోరాడుతుందని చేసి చూపించారు. దీంతో గడచిన అయిదేళ్లలో గోదావరి జిల్లా ప్రజల గుండెల్లో మరింతగా నాటుకుపో యింది. దీని ఫలితంగా పంచాయతీ, జడ్పీ, మున్సిపల్ ఎన్నికల్లో చిన్నచిన్న విజయాలతో జిల్లాలో తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించింది. గతేడాది అసెంబ్లీ ఎన్నికల సమయంలో జనసేనకు టీడీపీతో పొత్తు కుదరడంతో ఆ కలయిక గోదావరి జిల్లాలో ఓట్ల సునామీ సృష్టించింది.

# ప్రతి ఇంటిలో సౌర వెలుగులు

(మొదటి పేజి తరువాయి)
వృథా తగ్గించి, ఉత్పత్తి పెంచి నాణ్యమైన విద్యుత్ రైతులకు పగటి పూట తొమ్మిది గంటలు ఇస్తున్నాం. ఇంధన రంగంలో పది లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు సాధించనున్నాం. రాబోయే నాలుగేళ్లలో విద్యుత్ చార్జీలు పెంచబోమని ప్రజలకు మాటిస్తున్నాను.” అని చంద్రబాబు తెలిపారు. ఇంకా ఆయన ఏమన్నారంటే..

**కరెంటు స్వాపింగ్‌కు శ్రీకారం**

“ప్రజలనే విద్యుత్ ఉత్పత్తిదారులుగా తీర్చిదిద్ది కరెంటు స్వాపింగ్ విధానానికి శ్రీకారం చుడతాం. రాష్ట్రంలోని ప్రతి ఇంటిపై సోలార్ విద్యుత్ పలకలు ఏర్పాటు చేసి సొంత అవసరాలకు ఉత్పత్తి చేసుకునేలా ప్రోత్సహిస్తాం. మిగిలిన విద్యుత్‌ను ప్రభుత్వమే యూనిట్ రూ.2.09తో కొనుగోలు చేస్తుంది. ప్రభుత్వాలకు ఇప్పటి వరకూ ఎక్సైజ్, మైనింగ్, పెట్రోల్, డీజిల్ లాంటి వాటితోనే ఆదాయం అధికంగా ఉంది. ఇప్పుడు విద్యుత్ కూడా ఆదాయం తెచ్చిబెట్టబోతోంది. రాష్ట్రంలో 160గిగావాట్ల మేర పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా నిర్దేశించుకున్నాం. విద్యుత్ రంగంలో ఇప్పటికే ఐదు లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. తద్వారా 3.70లక్షల మందికి ఉద్యోగాలు వచ్చాయి.”

**కొనుగోలు వ్యయం తగ్గిస్తాం**

“రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తిపై దృష్టి సారించాం. యూనిట్ కొనుగోలు ధరను 5.16రూపాయల నుంచి 4.80రూపాయలకు తగ్గిస్తాం. భూతాపం వల్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి కోసం ప్రయత్నాలు ముమ్మరం అయ్యాయి. కృష్ణపట్నం స్టేజ్ 2, వీటీపీఎస్ స్టేజ్ 5, పోలవరం హైడ్రో పవర్ లాంటి ప్రాజెక్టుల నిర్మాణంలో గత ప్రభుత్వం చేసిన జాప్యం వల్ల అదనపు భారం పడుతోంది. ఒక అసమర్థుని వల్ల రూ.62,826కోట్ల అప్పు... రూ.1,12,422 కోట్లకు పెరిగింది. ఉత్పత్తి ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇస్తున్నాం. ప్రజలపై భవిష్యత్తులో భారం పడకుండా దూరదృష్టితో వ్యవహరిస్తున్నాం. రాబోయే ఐదేళ్లలో జెన్‌కో ద్వారా మనకు అవసరమైన విద్యుత్ ఉత్పత్తి చేసుకోవడానికి 1.07 కోట్ల విలువైన ప్రాజెక్టులు పూర్తి చేయబోతున్నాం. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగంలో ఇప్పటివరకు వెనుకబడి ఉన్నాం. దీనిని అధిగమించడం కోసం రాష్ట్రంలో ప్రతి 30 కిలోమీటర్ల దూరంలో ఒక చార్జింగ్ స్టేషన్ ఏర్పాటు చేయబోతున్నాం. ట్రాన్స్ మిషన్ కెపాసిటీ పెంపునకు రూ.16,500కోట్లు ఖర్చు చేయబోతున్నాం.” అని సీఎం వెల్లడించారు.

**కొరత లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా: మంత్రి గొట్టిపాటి**

పెరుగుతున్న విద్యుత్ వినియోగాన్ని దృష్టిలో పెట్టుకుని నాణ్యమైన కరెంటు సరఫరా చేసేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని ఆ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. గడిచిన తొమ్మిది నెలల్లో 40వేల కొత్త విద్యుత్ కనెక్షన్లు ఇచ్చామని, మరో పాతిక వేలు ఇవ్వబోతున్నామని చెప్పారు. విద్యుత్ రంగంపై చర్చ సందర్భంగా మాట్లాడిన సభ్యులు కళా వెంకట్రావ్, ప్రత్తిపాటి పుల్లారావు, జయ నాగేశ్వరరెడ్డి, పులివర్తి రామాంజినేయులు, వసంత కృష్ణప్రసాద్, పార్థసారథి, బండారు సత్యానందం, కాల్వ శ్రీనివాసులు సభ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి గొట్టిపాటి బదులిచ్చారు.

# వర్సిటీల్లో తప్పు చేయాలంటే భయం పుట్టాలి

**ఆంధ్రావర్సిటీ అక్రమాలపై విచారణకు ఆదేశించాం**

**అసెంబ్లీలో గత విసి అక్రమాలపై సభ్యులు ప్రశ్నలు**

**పూర్తిస్థాయి విచారణ చేపట్టామని లోకేశ్ హామీ**

అమరావతిమార్చి 13:-(రిపబ్లిక్ న్యూస్)
వర్సిటీల్లో తప్పు చేయాలంటేనే భయపడేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ఉంటాయని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఆంధ్రా యూనివర్సిటీ అక్రమాలపై అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో చర్చ జరిగింది. వైకాపా ప్రభుత్వ హయాంలో అనేక అక్రమాలు జరిగాయని తెదేపా, భాజపా, జనసేన ఎమ్మెల్యేలు సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈ అంశంపై తెదేపా ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాస్, వెలగపూడి రామకృష్ణబాబు, గణబాబు, జనసేన ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడారు. అనంతరం మంత్రి లోకేశ్ వారికి సమాధానమిచ్చారు. ఏయూలో అక్రమాలపై విజిలెన్స్ విచారణ జరిపిస్తామని స్పష్టం చేశారు. ఇన్‌ఛార్జ్ వీసీ ఇప్పటికే విచారణకు ఆదేశించారన్నారు. ఆ విచారణ నివేదిక రాగానే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. అంతకుముందు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై 9 నెలలు అవుతున్నా ఇంకా ఉపేక్షించడం తగదన్నారు. నిర్దిష్ట కాలపరిమితితో విచారణను వేగవంతం చేయాలని ఆయన కోరారు. మరో ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ.. గతంలో వీసీగా పనిచేసిన ప్రసాదరెడ్డి వైకాపా అధ్యక్షుడి తరహాలో వ్యవహరించారని ఆరోపించారు. ఎంతో పేరున్న ఏయూను రాజకీయ వేదికలా ఆయన మార్చారని ఆక్షేపించారు. ఇతర వర్సిటీల ప్రక్షాళన కూడా జరగాలని జనసేన ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ కోరారు. ఆంధ్రా యూనివర్సిటీ అంటే అందరికీ ఒక సెంటిమెంటుతో కూడుకున్నదని, బ్యాంక్ ఆఫ్ అమెరికా ఛైర్మన్, జిఎమ్మార్ అధినేత ఏయూలో చదువుకుని వచ్చిన వారేనని, ఏయూ ప్రపంచంలోనే టాప్ 100లో ఉండాలని సిఎం చంద్రబాబు భావించారని విద్య,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ (ఓతినితిబ:స ఔజీసజీ ఒనీ:బఠ) అన్నారు. గురువారం అసెంబ్లీలో ప్రశ్నోత్తర సమయంలో ఆయన



మాట్లాడుతూ.. ఏయూ టాప్‌లో ఉండాలనే ఉద్దేశంతో ఐఐటి కరఖ్ పూర్ ప్రొఫెసర్ రాజశేఖర్‌ను ఏయూ వీసీగా నియమించామన్నారు. మాజీ సిఎం జగన్ విశాఖపట్నం వస్తే పిల్లలను రోడ్డుపైకి తెచ్చి స్వాగతం పలికించుకునేవారని, రూసా గ్రాంట్స్, ఇస్రో గ్రాంట్‌ను దుర్వినియోగం చేశారని మంత్రి లోకేష్ విమర్శించారు. మాజీ వీసీ ప్రసాదరెడ్డి రూలింగ్ పార్టీకి అనుకూలంగా ప్రచారం చేశారని అన్నారు. దీనిపై ఇన్చార్జి వీసీ ఒక కమిటీని నియమించారని తెలిపారు. విజిలెన్స్ అకౌంట్ కూడా వేశామన్నారు. సభ డిమాండ్ మేరకు కమిటీ విచారణ జరిపి 60 రోజుల్లో రిపోర్టు ఇవ్వాలని మంత్రి లోకేష్ కమిటీని ఆదేశించారు. ఇంకోసారి పొరపాటు చేయాలంటే బయపడేటట్టు చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఆంధ్రా యూనివర్సిటీ ప్రమాణాలను పెంచి గతవైభవం తీసుకువస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఏయూ మాజీ వీసీ ప్రసాద్ రెడ్డిపై ఉన్న ఆరోపణల విషయంలో ఇంత వరకూ ఎలాంటి చర్యలు తీసుకోలేదని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. ఫండ్స్ డైవర్సన్, అక్రమ నియామకాలతో ఏయూను రాజకీయ కార్యాలయంగా ఎలా మార్చారో అందరికి తెలుసునని అన్నారు. ఆంధ్ర యూనివర్సిటీ 1926లో స్థాపించబడిందని, తాను కూడా యూనివర్సిటీ పూర్వవిద్యార్థినని చెప్పారు. సెనేట్ హాలులో రాజకీయ నాయకుల పుట్టిన రోజు పార్టీలు చేశారని, అడ్మినిస్ట్రేషన్ మ్యాన్యువల్లో ఉన్నట్లు ఆయన ఫాలో అవ్వలేదని, ఇష్టానుసారం అపాయింట్మెంట్ ఇచ్చారని శ్రీనివాసరావు అన్నారు. అతనిని ప్రైవేటు కాలేజీల నుండి తెచ్చి అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా జగన్ నియమించారని, కొలిగ్స్ ఎవ్వరయినా లేట్‌గా వస్తే వారికి రూ. 25వేల్ను ÷న్ వేసేవారని అన్నారు. గతంలో గ్రాడ్యుఏట్ ఎమ్మెల్సి ఎన్నికలు అవుతుంటే ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలతో దసపల్లా హోటల్‌లో మీటింగ్ పెట్టారని అన్నారు. దీనిపై కూడా విచారణ చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చక కూడా ఇలాంటి క్రిమినల్స్ విషయంలో ఉదాసీనంగా ఉండడం తగదని అన్నారు. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు మాట్లాడుతూ.. ఎంతో చరిత్ర కలిగిన ఆంధ్రా యూనివర్సిటీని ప్రసాద్ రెడ్డి వైసీపీ కార్యాలయంగా మార్చాడని, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు, మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల్లో డబ్బు సంచులు మొదలుకోని అన్ని ఏయూలోనే జరిగాయన్నారు. యూజిసి రూసా నిధులు డిపిఆర్ ప్రకారం కాకుండా కోట్లది రూపాయయలు ఇష్టాను సారం నిధులు డైవర్ట్ చేశారని ఆరోపించారు. ఉద్యోగాల నుండి తొలగింపబడ్డ వ్యక్తిని బ్యూటిఫికేషన్ డీన్‌గా పెట్టి 80 లక్షల రూపాయలు దుర్వినియోగం చేశారని, యూనివర్సిటీలోని భారీ వృక్షాలను జగన్ హెలీప్యాడ్‌ల కోసం కొట్టేశారని వీటన్నింటిపై విచారణ జరపాలని ఆయన అన్నారు. ఆంధ్రా యూనివర్సిటీలో పరిశోధనలు చేస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసి విద్యార్థులను ఇబ్బందులు పెట్టారని,పేద విద్యార్థులకు యూనివర్సిటీని దూరం చేశారని, ఇంకా ప్రసాద్ రెడ్డి గురించి చెప్పాలంటే ఒక రోజు కూడా సరిపోదని.. ఆయనపై విచారణకు టైంబౌండ్ పెట్టి చర్యలు తీసుకోవాలి రామకృష్ణ బాబు డిమాండ్ చేశారు.ఆంధ్రాయూనివర్సిటీ అనగానే సర్వేపల్లి రాధాకృష్ణన్, సివిరామన్, సరోజిని నాయుడు, నీలం సంజీవరెడ్డిలు గుర్తుకు వస్తారని ఎమ్మెల్యే గణబాబు అన్నారు. నియామకం జరిగాక స్వామి భక్తితో విగ్రహం పెట్టారని, కార్పోరేషన్ ఎన్నికల్లో అభ్యర్థులకు బీఫాంలు ఏయూలో ఇచ్చారని, ఇలాంటివి మళ్లీ ఏ యూనివర్సిటీలో రాజకీయ కార్యకలాపాలు లేకుండా ఉండేలా కఠిన చర్యలు ఉండాలని అన్నారు. అన్ని ఆరోపణలపై విజిలెన్స్ విచారణ చేసి కాలపరిమితితో చర్యలు తీసుకోవాలన్నారు.

# ఎమ్మెల్సీలుగా ఐదుగురు ఏకగ్రీవం

**(మొదటి పేజి తరువాయి)**ఏకగ్రీవం కావడంతో జనసేన తరఫున నామినేషన్ దాఖలు చేసిన కొణిదెల నాగేంద్రరావు (నాగబాబు), బీద రవిచంద్ర (టీడీపీ), బి తిరుమల నాయుడు (టీడీపీ), కావలి గ్రీష్మ (టీడీపీ), సోము వీర్రాజు (బీజేపీ) ఏకగ్రీవమైనట్లు రిటర్నింగ్ అధికారి ఆర్ వనితారావు వెల్లడించారు. అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలు అందించారు.

# 2 లక్షల మందికి మైక్రోసాఫ్ట్ శిక్షణ

(మొదటి పేజి తరువాయి)
గ్రామీణ ప్రాంతాల్లోని 30 ఐటీఐల్లో 30 వేలమంది విదార్థులకు డిజిటల్ ప్రొడక్టివిటీలో ఏఐ శిక్షణను అందిస్తారని తెలిపారు. రాష్ట్రంలో యూనిసెఫ్ భాగస్వామ్యంతో పాస్‌పోర్టు టు ఎర్నింగ్ 2.ఓను ప్రవేశ పెట్టేందుకు వీలుగా 40,000 మందికి, కేంద్ర కార్మిక ఉపాధి మంత్రిత్వ శాఖ సహకారంతో మరో 20,000 మందికి ఏఐ నైపుణ్యాలలో శిక్షణను ఇస్తారని లోకేశ్ వెల్లడించారు. ప్రభుత్వ పౌరసేవలను మెరుగుపరచడంతో సహా ప్రభుత్వాధికారుల్లో సామర్థ్యాలను పెంచేందుకు 50,000 మందికి 100 గంటల సేపు మైక్రోసాఫ్ట్ శిక్షణ ఇస్తుందని లోకేశ్ చెప్పారు. ఇందుకోసం ఏపీఎసఎసడీసీతో సివిల్ సర్వీసెస్ కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రామ్‌ను అమలు చేస్తారన్నారు. కార్యక్రమంలో ఏపీఎసఎసడీసీ ఎండీ గణేశ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దినేశ్‌కుమార్, మైక్రోసాఫ్ట్ సౌత్ హెడ్ ఫర్ గవర్నమెంట్ బిజినెస్ దినేశ్ కనకమేడల, మైక్రోసాఫ్ట్ ఇండియా సౌత్ ఏసియా డైరెక్టర్ సందీప్ బంద్వేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో 'భారత్ సమ్మిట్'

(మొదటి పేజి తరువాయి)
దీనికోసం రెండు రోజుల్లో అధికారులతో కమిటీని ఏర్పాటు చేస్తామని చెప్పారు .విదేశాంగ మంత్రి జైశంకర్‌ను కలిసేందుకు దిల్లీ చేరుకున్న సందర్భంగా సీఎం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడారు. గాంధీ కుటుంబంతో తనకు మంచి అనుబంధముందని.. ఫొటోలు దిగి చూపించుకోవాల్సిన అవసరం లేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తానెవరో తెలియకుండానే పీసీసీ అధ్యక్షుడు, సీఎం పదవులకు ఎంపిక చేస్తారా? అని ప్రశ్నించారు. ఎవరి ట్రాప్‌లోనూ తాను పడనన్నారు. ప్రతిపక్ష నేత కేసీఆర్ గవర్నర్ ప్రసంగానికి రావడం కాదని.. అసెంబ్లీలో చర్చకు హాజరుకావాలన్నారు. డీలిమిటేషన్.. లిమిటేషన్ ఫర్ సౌత్ అని సీఎం వ్యాఖ్యానించారు. రాష్ట్రానికి రావాల్సిన వాటిపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పట్టించుకోవడం లేదన్నారు. ఆయా అంశాలు సాధించుకురావాలనే ఆయన్ను ప్రశ్నిస్తున్నట్లు చెప్పారు. కిషన్ రెడ్డి కేంద్ర మంత్రిగా ఉన్నారు కాబట్టే రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు సాధించుకొని రావాలని తాను ప్రశ్నిస్తున్నానని చెప్పారు. మిగతా రాష్ట్రాల కేంద్ర మంత్రులు వారి స్టేట్స్ కు కావాల్సినవి సాధించుకుంటున్నారని చెప్పారు. కిషన్ రెడ్డి మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. తాను ప్రధానిని ఆరు గ్యారెంటీలు అడగడం లేదని, రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన అడుగుతున్నానని చెప్పారు. కేంద్రం నుంచి రావాల్సిన ప్రాజెక్టులపై విన్నవిస్తున్నట్టు చెప్పారు. మెట్రోకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపితే పనులు మొదలవుతాయని అన్నారు. మెట్రో విస్తరణ హైదరాబాద్ కు గేమ్ చేంజర్ గా మారనుందని అన్నారు.
పదేండ్లలో కేసీఆర్ ఒక్క పాలసీ కూడా తేలేదని, తాను చేసినన్ని ఎవరూ చేయలేదని అన్నారు. నిరుద్యోగాన్ని 8.8 శాతం నుంచి 6.2శాతానికి తగ్గించగలిగానని అన్నారు. 2.2 లక్షల కోట్ల పెట్టుడులు తెలంగాణకి తెచ్చామని వివరించారు. పన్ను వసూళ్ల లో తెలంగాణ ముందంజలో ఉందన్నారు. రైతుల పొలాలు ఎండిపోతుంటే, టన్నెల్ లో ప్రాణాలు పోతుంటే, ప్రజలు కష్టాల్లో ఉంటే బిఆర్ఎస్ నేతలు డ్యాన్సులు వేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# జగన్‌తో పిన్నెల్లి గ్రామస్థుల భేటీ

## వారికి అండగా ఉంటామని హామీ




తాడేపల్లి,మార్చి 13:-(రిపబ్లిక్ న్యూస్) గ్రామ బహిష్కరణకు గురైన బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని వైయస్ జగన్ హామీ ఇచ్చారు. వైసీపీ సానుభూతిపరులన్న కారణంతో గ్రామం నుంచి బహిష్కరించారని.. గ్రామంలోకి వస్తే చంపేస్తామని కూటమి నేతలు బెదిరిస్తున్నారని బాధిత కుటుంబ సభ్యులు జగన్‌కు చెప్పుకున్నారు. ఈ సందర్భంగా వారికి అండగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉంటుందని జగన్ భరోసానిచ్చారు.తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ అధినేత వైయస్ జగన్‌ను గురజాల నియోజకవర్గం మాచవరం మండలం పిన్నెల్లి గ్రామస్తులు కలిశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే.. దాదాపు 400 వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరుల కుటుంబాలపై గ్రామ బహిష్కరణ వేటు వేసింది. బహిష్కరణకు గురైన కుటుంబాలు మైనారిటీ, ఎస్సీ, బీసీలకు చెందినవే కావడం గమనార్హం. గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో పిన్నెల్లి గ్రామస్తులు వైయస్ జగన్‌ను కలిశారు. వీరితో పాటు తురకపాలెం, మాదెనపాడు, చెన్నాయపాలెం గ్రామాలకు చెందిన మరికొంత మంది కూడా జగన్‌ను కలిశారు. పిన్నెల్లి గ్రామ బహిష్కరణ విషయంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ న్యాయపరంగా హైకోర్టులో కూడా పోరాడుతుంది. వచ్చే రెండు నెలల్లో ఛలో పిన్నెల్లి కార్యక్రమానికి ఆపార్టీ సిద్ధమవుతుందని సమాచారం.

# రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా కూటమి పాలన

(మొదటి పేజి తరువాయి)
ఇటీవల గంగాధర నెల్లూరులో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ అన్ని పనులు తెలుగుదేశం వారికే చేయాలి.. వైఎస్సార్‌సీపీ వారికి ఏ పనీ చేయకూడదు.. అలా చేస్తే పాముకు పాలుపోసినట్లేనంటూ చేసిన తీవ్ర వ్యాఖ్యలను గవర్నర్ దృష్టికి తీసుకువచ్చామని తెలిపారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసే సందర్భంలో ఎటువంటి వివక్ష లేకుండా ప్రజలందరికీ సమదృష్టితో పాలనను అందిస్తానంటూ రాజ్యాంగంపై ప్రమాణం చేసిన చంద్రబాబు, దానికి విరుద్ధంగా చేసిన వ్యాఖ్యలపై తక్షణం గవర్నర్ చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి ప్రజాస్వామిక స్ఫూర్తికి వ్యతిరేకంగా పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వంలో సంక్షేమాన్ని అందుకునే లబ్ధిదారులకు పార్టీలు, వర్గాలు ఉండవని అన్నారు. ప్రభుత్వం నిర్ధేశిరచిన ప్రమాణాలతో అర్హతను బట్టి పథకాలను వర్తింపచేస్తారని, కానీ చంద్రబాబు మాత్రం ఒక వర్గానికి మాత్రమే మేలు చేయాలని, కొందరి పట్ల వివక్ష చూపించాలంటూ చేసిన వ్యాఖ్యలు దారుణమని అన్నారు. స్వాతంత్రం వచ్చిన తరువాత ఇప్పటి వరకు ఏ రాజకీయ నాయకుడు చంద్రబాబులా మాట్లాడలేదన్నారు. రాష్ట్రంలోని ఏ రాజకీయపార్టీ అయినా వారి సిద్ధాంతాలు, విధానాల ప్రకారం పనిచేస్తుందని, రాష్ట్రంలోని మొత్తం ప్రజలకు మేలు చేసేలా పనిచేయాలన్నదే వారి లక్ష్యంగా పెట్టుకుంటారని అన్నారు. ఏ పార్టీ అయినా వ్యక్తిగత ఏజెండాతో పనిచేయవని, కానీ ముఖ్యమంత్రి పదవిలో ఉన్న చంద్రబాబు దానికి భిన్నంగా చేసిన వ్యాఖ్యలు, ఆయన అనుసరిస్తున్న విధానాలపై తక్షణం స్పందించాలని గవర్నర్‌ను కోరామని తెలిపారు. సామాన్యుల అవసరాలకు కూడా రాజకీయ పార్టీ రంగు పులమడం దారుణమన్నారు. ప్రతిపక్ష పార్టీగా ప్రజల ప్రయోజనాల కోసమే వైఎస్సార్‌సీపీ.. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు. ఈ ప్రభుత్వ మెడలు వంచి ప్రజలకు ప్రయోజనాలు కలిగించేలా వ్యవహరిస్తామని తెలిపారు. రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా యాక్టివీస్టలు, చివరికి జర్నలిస్ట్‌లపైన కూడా తప్పుడు కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిని కూడా గవర్నర్ దృష్టికి తీసుకువచ్చామని బొత్స సత్యనారాయణ తెలిపారు. గవర్నర్‌ను కలిసిన వారిలో మాజీ మంత్రులు వెల్లంపల్లి శ్రీనివాసరావు, మేరుగు నాగార్జున, విడదల రజనీ, కారుమూరు వెంకట నాగేశ్వరరావు, విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, గుంటూరు మేయర్ కావటి మనోహర్ నాయుడు వున్నారు.

# పదోతరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణపై ఆర్‌జెడి సమావేశం



**కర్నూలు ప్రతినిధి మార్చి 13(రిపబ్లిక్ న్యూస్)** మార్చి 2025 యస్‌యస్‌సి పబ్లిక్ పరీక్షల ఏర్పాట్లకు సంబంధించి ఈనెల 15.03.2025 శనివారం ఉదయం 10.00ల నుండి 12.00 గంటల వరకు కర్నూలు నగరంలోని బీ%-%క్యాంప్ నందున్న టీజివి కళ్యాణమంటపం సమావేశం నిర్వహించబడుతుంది. ఈ సమావేశానికి కర్నూలు-నంద్యాల రెండు జిల్లాలకు చెందిన చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంట్ అధికారులు హాజరవ్వాలి. సమావేశానికి కడప RJDSE కె .శ్యామ్యూల్ హాజరుకానున్నారు. కావున పరీక్షలకు నిర్వహణకు సంబంధించి కీలకమైన సూచనలు ఆదేశాలు ఇవ్వనున్న నేపథ్యంలో ఈ సమావేశము అత్యంత ముఖ్యమైనదిగా భావించాలి. కావున ఈ సమావేశానికి కర్నూలు-మరియు నంద్యాల జిల్లాలకు సంబంధించిన చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంట్ అధికారులు హాజరవ్వాలని కోరడమైనది.ం

## రాయలసీమ యూనివర్సిటీ అవినీతి అక్రమాలకు పాల్పడిన మాజీ అధికారి పై సిఐడి విచారణ ను వేగవంతం చేయాలని విద్యార్థి సంఘాల డిమాండ్




**కర్నూలు ప్రతినిధి మార్చి 13(రిపబ్లిక్ న్యూస్):** రాయలసీమ యూనివర్శిటీ లో అవినీతి అక్రమాలకు పాల్పడిన మాజీ అధికారి పై సిఐడి విచారణ ను వేగవంతం చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వర్శిటీ ముఖద్వారం ఎదుట నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప, భీమ్ ఆర్మీ రాష్ట్ర కన్వీనర్ యస్.విజయ భాస్కర్, అంబేద్కర్ స్టూడెంట్ అసోసియేషన్ కన్వినర్ మధుక్రిష్ణ లు మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా వర్శిటీ నందు ఉన్నత పదవులు పొంది ధనార్జనే ధ్యేయంగా పరిపాలన కొనసాగించి కొన్ని కీలక ఆర్థిక పరమైన అంశాలకు సంబందించి వొచర్స్, ఫర్నిచర్ మిస్సింగ్,కీలక ఫైళ్ల దొంగతనాలు ఇతర అంశాలకు సంబందించి విజిలెన్స్, సి ఐ డి కేసులు ఉన్నప్పటికీ గత ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదు.కూటమి ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి పెండింగ్ కేసులపై విచారణ చేపట్టి వర్సిటీ లో ప్రశాంత వాతావరణం నెలకొల్పాలని అన్నారు.పెండింగ్ కేసులను వెంటనే పూర్తి చేసి యూనివర్సిటీ లో పాలనను గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టి ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి వెంకటేష్, అంజి, లోకునాయక్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## ఓర్వకల్లు మండలం ఓర్వకల్లు విలేజ్ లో ఎంతో ప్రాముఖ్యత అల్లా ప్రకాష్ మీరా దర్గాకు తక్షణమే సిసి రోడ్ మంజూరు చేయాలి. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) డిమాండ్ ...



**కర్నూలు ప్రతినిధి మార్చి 13 (రిపబ్లిక్ న్యూస్)**
ఈరోజు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఎంపీడీవో శ్రీనివాసులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి రమేష్ రైతు సంఘం మండల కార్యదర్శి సుధాకర్లు మాట్లాడుతూ ఓర్వకల్లు మండలం ఓర్వకల్లు విలేజ్ లో ఎంతో ప్రాముఖ్యత చెందిన అల్లా ప్రకాష్ మీరా దర్గాకు ఎంతోమంది భక్తులు ప్రజలు ప్రతి ఒక్క వారంలో రెండు రోజులు ఎంతో భక్తిశ్రద్ధలతో ప్రజలు దేవుణ్ణి ప్రార్థిస్తూ పూజిస్తూ ఉంటారు. ఈ దర్గాకు పోవడానికి రోడ్డు లేక ఎంతో ఇబ్బందికరంగా ఉంది చిన్న వాన పడినా కూడా వంక లాగా పారుతూ భక్తులు పోవడానికి కూడా రోడ్డు లేక ఎంతో ఇబ్బందిగా ఉండి వాటర్ పారిపోతునే బురాధ మయంగా ఉంది భక్తులకు చాలా ఇబ్బందికరంగా ఉంది తక్షణమే అధికారులు స్పందించి స్పందించి ఈ దర్గాకు సిసి రోడ్ తక్షణమే మంజూరు చేయగలరని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ విన్నవించుకుంటున్నాము ఈ కార్యక్రమంలో నాయకులు శివ తదితరులు పాల్గొనడం జరిగింది..

## ప్రభుత్వ పాఠశాలలో అష్టావధానం..




**కర్నూలు ప్రతినిధి మార్చి 13 రిపబ్లిక్ న్యూస్**
తెలుగు భాష గొప్పతనానికి అష్టావధానం ప్రతీకగా నిలుస్తుందని కర్నూలు కు చెందిన అష్టావధాని డాక్టర్. బొరెల్లి హర్ష తెలిపారు. కర్నూలు సమీపంలోని మిలటరీ కాలనిలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరమ్మ ఆధ్వర్యంలో అష్టావధానం నిర్వహించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఎంతగానో ఉపయోగపడుతాయని అష్టావధాని డాక్టర్. హర్ష అన్నారు. జీవితంలో వచ్చే సవాళ్లను ఏవిధంగా ఎదుర్కొనాలో అష్టావధానం నెర్పిస్తుందన్నారు. డాక్టర్. బొరెల్లి హర్ష ఇప్పటి వరకు 22 అష్టావధాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ డీఈఓ ఎన్. హనుమంతరావు పాల్గొన్నారు. ఈసందర్భంగా ముఖ్య అతిథిని ఉపాధ్యాయులు సన్మానించారు.ఈకార్యక్రమంలో ఏ. సుదాకర్ శర్మ ,మారేడు రాముడు, సురేష్, చంద్రమౌళిని, వరలక్ష్మి, పాండురంగయ్య, శ్రీనివాసులు, రాజశేఖర్, రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

# రామాయణాన్ని తెలుగు భాషలోనికి అనువదించిన తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా




**కర్నూలు, ప్రతినిధి మార్చి 13:- (రిపబ్లిక్ న్యూస్)** సంస్కృత రామాయణాన్ని తెలుగు భాషలోనికి అనువదించిన తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తొలి తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ జయంతిని పురస్కరించుకొని వారి చిత్ర పటానికి పూలమాల వేసి జిల్లా కలెక్టర్ నివాళులర్పించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాల్మీకి రచించిన రామాయణాన్ని సంస్కృతం నుండి సరళంగా అందరికీ అర్థమయ్యే రీతిలో తెలుగు భాషలోనికి రచించిన కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబను స్మరించుకోవడం సంతోషించదగిన విషయమన్నారు.. వ్యవహారిక భాషలో రామాయణం అందరికీ అర్థమయ్యే విధంగా, రామాయణాన్ని చక్కగా వివరించడంలో మొల్ల పాత్ర ఎంతో గొప్పదని కలెక్టర్ పేర్కొన్నారు. ఆ రోజుల్లో చదువు అందుబాటులో ఉండడమే చాలా తక్కువని, ఆడవారికైతే ఇంకా తక్కువగా ఉండేదని, అలాంటి కాలం లో సంస్కృతం అభ్యసించి తెలుగు వ్యాకరణాలు అన్ని తెలుసుకొని రామాయణం లాంటి మహా గ్రంధాన్ని తెలుగులోకి రచించగలిగి ప్రజలకు అందించడం అంటే చిన్న విషయం కాదన్నారు. ఇందుకోసం ఎన్నో పోరాటాలు, వ్యక్తిగత సమస్యలు ఎదుర్కొని ఉండొచ్చన్నారు... తెలుగులో రామాయణం లాంటి గొప్ప కావ్యం అందించిన వారి దీక్ష, పట్టుదల అందరికీ స్ఫూర్తిదాయకం, మార్గదర్శకం అని కలెక్టర్ కొనియాడారు..ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, సెట్కూరు సీఈవో డాక్టర్ కె వేణుగోపాల్,వివిధ కుల సంఘాల నాయకులు, పాల్గొని కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబకు ఘనంగా నివాళు లర్పించారు.

## పేద ముస్లింలకు రెండు సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలి- సిపిఐ




**కర్నూలు ప్రతినిధి మార్చే 13 (రిపబ్లిక్ న్యూస్)** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కర్నూల్ నగర సమితి ఆధ్వర్యంలో ఈరోజు కర్నూలు కలెక్టరేట్ ముందు ధర్నా చేపట్టడం జరిగినది ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఐ నగర సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా హాజరైన సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి ఇన్సాఫ్ జిల్లా నాయకులు అన్వర్ భాష మాట్లాడుతూ కర్నూలు నగర లోని జొహరాపురం గ్రామ రెవిన్యూ పరిధిలో ఉన్న వకు బోర్డు భూమి. సర్వే నెంబరు 154 లో ఈ సర్వే నెంబర్ భూమి మొత్తం విస్తీర్ణం 12 ఎకరాల 49 సెంట్లు ఈ భూమి ఇప్పటికే దాదాపుగా ఏడు ఎకరాల దాకా అన్యాక్రాంతమైంది ఉన్న ఐదు ఎకరాలు కూడా కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేసి ప్లాట్లు వేసి అమ్మివేయాలనే ఆలోచనలో ఉన్నారు. కావున తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి కర్నూలు నగరంలో వేల మంది ముస్లిం సోదరులు ఇల్లు లేక ఇంటి అద్దెలు కట్టుకోలేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారు వారందరికీ రెండు సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలని భూమిని కాపాడాలని కలెక్టర్ ఆఫీస్ ముందు జరిగిన ధర్నాలు వారు కలెక్టర్ కోరారు ఈ స్థలాన్ని వక్కు బోర్డు అధికారులు పరిశీలన చేయాలని ఎవరైతే కబ్జా చేయాలని చూస్తున్నారో వారి పైన తక్షణమే కేసు నమోదు చేయాలని పేద ముస్లింలకు ఇంటి స్థలాలు రెండు సెంట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు .సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులను తరలించి ప్రతి ఒక్కరికి రెండు సెంట్లు ప్రకారం మా పార్టీ ఆధ్వర్యంలో పంచుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమాల్లో సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు నాగరాజు మహిళా సమైక్య కార్యవర్గ సభ్యులలో ఎస్ గిడ్డమ్మ కుమ్మరి వీధి నాయకురాలు జరీనా బేగం .గని గల్లి నాయకురాలు దేవి భాయ్ గీతా ముఖర్జీ నగర్ నాయకురాలు ఆశ బేగం సోఫియా ఇందిరమ్మ బిల్డింగులున్నట్టు నాయకురాలు కరీమున్నీ ప్రజానాట్యమండలి నగర అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు శివ డప్పు బద్రి రాజేష్ భీమిరెడ్డి శీను రాజన్న పురుషోత్తం మరియు ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఒల్డ్ లెక్చర్ హాల్ లో ప్రపంచ కిడ్నీ డే






**కర్నూలు ప్రతినిధి మార్చి 13(రిపబ్లిక్ న్యూస్):**
కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో (WKD) ప్రపంచ కిడ్నీ డే సందర్భంగా కిడ్నీల ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు జి జి హెచ్ మరియు కేఎంసి, నెఫ్రాలజీ విభాగం ఆధ్వర్యంలో సీఎంఈ ప్రోగ్రాం నిర్వహించినట్లు తెలిపారు.
కిడ్నీ సంబంధిత వ్యాధులను గుర్తించి ప్రజలకు అవగాహన కల్పించడం దీని ముఖ్య ఉద్దేశ్యం అధిక సోడియం కలిగిన ఆహారాలు, కార్బోనేటెడ్ పానీయాలు, ప్రాసెస్ చేసిన మాంసం మొదలైనవి మూత్రపిండాల ఆరోగ్యానికి హాని కలిగిస్తాయి మంచి ఆరోగ్యనికై ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించి మంచి ఆహారము మరియు వ్యాయామం చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని అన్నారు.కర్నూల్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా.చిట్టి నరసమ్మ, మాట్లాడుతూ ప్రపంచ కిడ్నీ డే సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా దీర్ఘకాలిక మూత్రపిండాల వ్యాధి (సీకేడీ) గురించి అవగాహన పెంచడానికి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఈ సమస్యను ఎదుర్కోవడంలో ప్రజలందరి భాగస్వామ్యన్ని పెంచడానికి ఇదో మంచి ముందడుగని అన్నారు. కిడ్నీ అనేది మన అవయవాలలో ముఖ్య భాగమని శరీరంలో ఎటువంటి చెడు పదార్థాలైన బహిర్గతం చేయడానికి ఉపయోగపడుతుందని అన్నారు.కిడ్నీ సంబంధించిన డైట్ ప్రతి ఒక్కరు అనుసరించాలని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డా.ఎ.శశికిరణ్ M.D.,D.M. సీనియర్ నెఫ్రాలజిస్ట్ & ట్రాన్స్‌ప్లాంట్ ఫిజిషియన్ యశోద హాస్పిటల్, హైదరాబాద్ ,ఈ కార్యక్రమానికి డిప్యూటీ సూపరింటెండెంట్, డా. శ్రీరాములు, డా.సీతారామయ్య, నెఫ్రాలజీ విభాగపు వైద్యులు, డా.జిక్కి, డా.అనంత్, డా.వెంకటపక్కి రెడ్డి, డా.శ్రీధర్ శర్మ, మరియు వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన ర్యాలీ






### నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా

**నంద్యాల క్రైం, మార్చి (రిపబ్లిక్ న్యూస్):**
ట్రాఫిక్ పోలీసులు, ప్రభాత్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీ, పార్నపల్లి సంయుక్తంగా రోడ్ సేఫ్టీ ట్రాఫిక్ నియమ నిబంధనలపై ఫ్లక్ కార్డులు చేత పట్టుకొని ప్రజలకు అవగాహన కల్పించేందుకు గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ నంద్యాల పట్టణ కేంద్రంలోని టెక్కె నుండి గాంధీ చౌక్ వరకు సుమారు 120 మంది విద్యార్థులతో, ట్రాఫిక్ అధికారులు, సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. మోటార్ వెహికల్స్ చట్టం ఉల్లంఘనల ప్రభావం, పెరిగిన చలాన్ల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. విద్యార్థులు ఫ్లక్ కార్డులు పట్టుకుని, హెల్మెట్ ధరించడం, సీట్బెల్ట్ ఉపయోగించడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం వంటి ఇతర అంశాల తో నినాదాలు చేశారు. ర్యాలీ సందర్భంగా మద్యం తాగి వాహనం నడపడం, అతివేగం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఉపయోగించడం వంటి ఉల్లంఘనలకు పెరిగిన జరిమానాల గురించి సమాచారం ఉన్న పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ఎంత ముఖ్యమో ప్రజలకు తెలియజేయడమే లక్ష్యంగా ముందుకు సాగింది. స్థానిక ప్రజలు పోలీసు సిబ్బందిని, విద్యార్థుల శ్రమను ప్రశంసిస్తూ, తమ మద్దతు తెలిపారు.

# కిడ్నీలు ఆరోగ్యంగా ఉన్నాయా?!

**మధుమేహం, రక్తపోటు, ఊబకాయం ఉన్న వారు కిడ్నీవ్యాధి బారిన పడే ప్రమాదం ఎక్కువప్రారంభ దశలోనే చికిత్స చేస్తే కొంత సేఫ్..**

**డా. సాయి వాణి, ప్రముఖ నెఫ్రాలజిస్ట్, కర్నూలు.**

**కర్నూలు, ప్రతినిధి మార్చి 13(రిపబ్లిక్ న్యూస్)** ప్రపంచ జనాభాలో 850 మిలియన్ మంది. మన దేశంలో ప్రతి వంద మందిలో పది మంది, మన రాష్ట్రంలో ప్రతి వంద మందిలో 17 మంది కిడ్నీ వ్యాధుల బారిన పడుతున్నారు. మన రాష్ట్రంలో ఎన్‌సిడి ఎస్ సర్వే ప్రకారం చిన్న పిల్లలో 28.6 మందికి కిడ్నీ పనితనం తగ్గినట్లు తేలింది. మన పక్క రాష్ట్రాలైన కర్ణాటక, తమిళనాడులో ఈ సంఖ్య 0.1 శాతం మాత్రమే ఉంది. ఏపీలో సుమారు 13,500 మంది రక్తం డయలసిస్ , 1200 మంది పొట్ట డయాలసిస్, 200 మంది కిడ్నీ మార్పిడి చేయించుకుంటున్నారు. 4 గంటల రక్తపు డయాలసిస్ కు 120 నుంచి 150 లీటర్ల నీళ్లు అవసరం ఉంటుంది. ఒక రక్తపు డయాలసిస్ లో 1.5 నుంచి 2 కేజీ ల ప్లాస్టిక్ వ్యర్థాలు వస్తాయి. ఇవి గ్లోబల్ వార్మ్ కు కారణమై మన వాతావరణానికి చాలా చెడు జరుగుతుంది. దీనిన నివారించడానికి మనం తీసుకోవాల్సిన నివారణ చర్యల గురించి ఈ రోజు తెలుసుకుందాం.

**కలుషిత నీరు తాగితే:**

మంచి ఆహారం, కలుషితం లేని మంచి నీరు తాగడం



వల్ల కిడ్నీ వ్యాధులను నివారించవచ్చు.

**ప్రైమరీ ప్రివెన్షన్ :**

కిడ్నీ వ్యాధులు రావడానికి ముఖ్య కారకాలు.. మధు మేహం, రక్త పోటు, ఊబకాయం. ఈ వ్యాధులు రాకుండా చూసుకోవడాన్ని ప్రైమరీ ప్రివెన్షన్ అంటారు.

**సెకండరీ ప్రివెన్షన్ :**

కిడ్నీ వ్యాధి కారకాలు మధుమేహం, రక్తపోటు, ఊబకాయం ఉన్న వారిలో కిడ్నీ వ్యాధులు రాకుండా ఉండటానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను సెకండరీ ప్రివెన్షన్ అంటారు.

**స్క్రీనింగ్ టెస్టు చేయించుకోవాలి :**

మూత్రంలో ప్రొటీన్స్ ఎంత మోతాదులో వెళ్తున్నాయి. రక్తంలో సెరమ్ క్రియేషన్స్ పరీక్షించడం, అల్ట్రా సౌండ్ తో రెండు మూత్ర పిండాలు ఎలా ఉన్నాయో తెలుసుకునేందుకు స్క్రీనింగ్ టెస్టు చేయించుకోవాలి.

**ఎవరు స్క్రీనింగ్ పరీక్ష చేసుకోవాలి:**

40 ఏళ్ల వయస్సు వారు స్క్రీనింగ్ పరీక్ష చేసుకోవాలి. మధుమేహం , రక్తపోటు, ఊబకాయం ఉన్న వారు , వంశ పారం పర్యంగా కిడ్నీ జబ్బులు, గుండె, బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిన వాళ్లు. గుండె జబ్బులు, బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిన వాళ్లు స్క్రీనింగ్ టెస్టు చేయించుకోవాలి.

# ట్రేడ్ లైసెన్స్ బకాయిలపై అధికారుల కొరడా

**-వాణిజ్య దుకాణాల ఎ ఆదుట నిరసనల హెూరు - వినూత్నంగా బకాయిదారులకు పువ్వులతో విజ్ఞాపన**

కర్నూలు ప్రతినిధి మార్చి13( రిపబ్లిక్ న్యూస్) నగరంలో వాణిజ్య దుకాణదారులు నగరపాలక సంస్థ నుండి ట్రేడ్ లైసెన్స్ తీసుకొని, ప్రభుత్వ ప్రయోజనాలను సగర్వంగా పొందాలని నగరపాలక పారిశుద్ధ్య పర్యవేక్షకులు నాగరాజు సూచించారు. గురువారం ఆయన సిబ్బందితో కలిసి పాత బస్టాండ్‌లో మొండి బకాయిదారులపై కొరడా ఝుళిపించారు. వినూత్నంగా ట్రేడ్ లైసెన్స్‌ను పునరుద్ధరణ చేసుకుని దుకాణదారులకు పువ్వులు ఇచ్చి, నగరపాలక చట్టాలకు సహకరించాలని విజ్ఞాపన చేశారు. దీర్ఘకాలంగా మొండిబకాయిలు ఉన్న దుకాణాల వద్ద నిరసన వ్యక్తం చేశారు. సహకరించని దుకాణాలను సీజ్ చేశారు.

ఈ సందర్భంగా పారిశుద్ధ్య పర్యవేక్షకులు నాగరాజు






మాట్లాడుతూ.. పన్నులతోనే ప్రగతి సాధ్యమవుతుందని, వ్యాపారులు ప్రతి ఏడాది తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్‌ను బాధ్యతయుతంగా పునరుద్ధరణ చేసుకోవాలని సూచించారు. ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం నడపడం చట్టవిరుద్ధమని, దీనివల్ల జరిమానాలు, వ్యాపారాన్ని మూసివేయడం జరుగుతుందని తెలిపారు. వ్యాపారులు తక్షణమే తమ మొండి బకాయిలను చెల్లించాలని, ట్రేడ్ లైసెన్స్ పునరుద్ధరణ చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో పారిశుద్ధ్య తనిఖీదారులు లోకేష్, జిలాని, కార్యదర్శులు, పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీల సలహాలను పరిగణలోకి తీసుకుంటాం

**-కర్నూలు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి యస్.రవీంద్రబాబు**

కర్నూలు ప్రతినిధి మార్చి13- (రిపబ్లిక్ న్యూస్) రాజకీయ పార్టీలు తెలిపే సలహా సూచనలు, అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని, పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కర్నూలు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు తెలిపారు. గురువారం నగరపాలక కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్వో మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతినెల మొదటి వారంలో రాజకీయ ప్రతినిధుల సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇచ్చే సలహా సూచనలు, అభ్యంతరాలను పరిశీలించి, ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్తామన్నారు.

కాగా సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు పలు సమస్యలను లేవనెత్తారు. జోహరపురం సమీపంలోని ఇందిరమ్మ కాలనీలో పోలింగ్ కేంద్రం



లేక, జోహరపురం 257, 258వ పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు వెళ్ళాల్సి వస్తుందని, వారిని దృష్టిలో ఉంచుకుని ఇందిరమ్మ కాలనీలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని తెలుగుదేశం పార్టీ, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, సిపియం , ఇతర పార్టీల ప్రతినిధులు ఆర్వో దృష్టికి తీసుకొచ్చారు. ఓటర్ల జాబితాలో చిరునామా, నగరపాలక ఇంటి నెంబర్లు కొత్తవి గందరగోళంగా ఉందని ప్రతినిధులు ఆర్వో దృష్టికి తెచ్చారు.కార్యక్రమంలో తహశీల్దార్ ఇ.వెంకటలక్ష్మి,



డిప్యూటీ తహశీల్దార్ డబ్ల్యూ.ధనుంజయ్, సూపరింటెండెంట్ సుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.

# డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఆంధ్రప్రదేశ్లో ఏర్పాటు చేయాలి: ఏఐఎస్ఏ

**2024-25 అకడమిక్ సంబంధించి అడ్మిషన్లు నిర్వహించాలి**

**: ఐసా రాష్ట్ర కార్యదర్శి ఏ.నాగరాజు జిల్లా కార్యదర్శి స్వామిదాసు నాగార్జున**

**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 13 (రిపబ్లిక్ న్యూస్)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డా.బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా కేంద్రంలోని డా.బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ రీజనల్ సెంటర్ ముందు విద్యార్థులతో కలిసి ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐసా రాష్ట్ర కార్యదర్శి ఏ.నాగరాజు ,ఐసా జిల్లా కార్యదర్శి స్వామిదాసుగారి నాగార్జున మాట్లాడుతూ... దేశంలోనే మొట్టమొదటి సార్వత్రిక విశ్వవిద్యాలయం 1982 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర




మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఆంధ్రప్రదేశ్లో సార్వత్రిక విశ్వవిద్యాలయం ఏర్పాటు చేశారని తర్వాత 1991 డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రభుత్వం మార్చడం జరిగిందని రాష్ట్ర విభజన అనంతరం 10 సంవత్సరాల పాటు ఉమ్మడి గా కొనసాగించారని రాష్ట్రం విడిపోయి 10 సంవత్సరాలు పూర్తయినప్పటికి రాష్ట్రంలో అంబేద్కర్ ఓపెన్ ఏర్పాటు చేయలేకపోయాకపోవడం సిగ్గు చేటని. 2024-25 విద్యా సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ లోని 76 కేంద్రాలలో అడ్మిషన్లను నిలిపివేయడం దారుణమని . ఈ చర్యతో ఆంధ్రప్రదేశ్లోని విద్యార్థులు మరియు సిబ్బంది తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

లక్షల మంది పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు ఉన్నత విద్యను అందించే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయాన్ని రాష్ట్రం ఏర్పాటు చేయాల్సిందిగా ఐసా గా డిమాండ్ చేశారు. రాబోయే రోజులలో విద్యార్థులను,విద్యార్థి యువజన సంఘాల నాయకులను కలుపుకుని రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐసా నాయకులు పెద్దయ్య, నాని,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయంలో బైటాయించి నిరసన



**కర్నూలు ప్రతినిధి మార్చి 13 (రిపబ్లిక్ న్యూస్):** పొదుపు మహిళల సమస్యలు పరిష్కరించాలని కర్నూలు కలెక్టర్ కార్యాలయం లోని డిఆర్ డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ వై.పి. రమణా రెడ్డి చాంబర్ ముందు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ మహిళా ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కర్నూలు జిల్లా పత్తి కొండ నియోజకవర్గంలో గత మూడు నెలలుగా పొదుపు మహిళల సమావేశం నిర్వహించకుండా రాజకీయ జోక్యం తో తెలుగు మహిళా అనే ఓమహిళను వీఓ గా నియమించారని వారు తెలిపారు. ఏపీయం లు సీసీ లు చేసిన అవకతవకలపై విచారణ చేసి పొదుపు మహిళలకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ కు స్పందన కార్యక్రమంలో కోరామని... ఈవిషయంలో పూర్తి ధర్యాప్తు చేయాలని కలెక్టర్ పీడీని కోరారని పట్నం రాజేశ్వరి తెలిపారు. అధికారులు ఎలాంటి విచారణ జరిపించలేదన్నారు. ప్రస్తుతం ఉన్న పీడీ రమణా రెడ్డి ఏపీయం, సీసీలు నాకు సంబంధంలేదు అని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. వెంటనే పత్తికొండ లో పొదుపు మహిళలలో సర్వసభ్య సమావేశం నిర్వహించి వీఓలను ఎన్నుకోవాలని కోరారు. లేనిపక్షంలో ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# పరిశుభ్రత పాటించాలి - పిఎస్ సుజాత

**బండి ఆత్మకూరు, మార్చి 13, (రిపబ్లిక్ న్యూస్):-** ప్రజలు తమ ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పంచాయతీ సెక్రెటరీ సుజాత సూచించారు. గురువారం ఆమె మండలంలోని ఈర్నపాడు గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. గ్రామంలోని వీధుల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం తొలగించి బ్లీచింగ్ పౌడర్, సున్నం, వేస్ట్ ఆయిల్ చదివించారు. ఈ సందర్భంగా



**పారిశుధ్య పనులు పరిశీలిస్తున్న సెక్రటరీ సుజాత**

ఆమె ప్రజలకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా రోడ్లపై నీరు పారబోయరాదన్నారు. దీనివల్ల రోడ్లపై మురుగు చేరి దుర్వాసన వెదజల్లడమే కాకుండా దోమలు వ్యాప్తి చెంది ప్రజలు రోగాల బారిన పడే అవకాశం లేకపోలేదని ఆమె సూచించారు. వీటిని దృష్టిలో ఉంచుకొని ప్రజలు ఇంటి పరిసర ప్రాంతాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**బండి ఆత్మకూరు, మార్చి 13, (రిపబ్లిక్ న్యూస్):-** రాష్ట్రంలోని ఆదర్శ పాఠశాలలో 2025 - 26 విద్యాసంవత్సరానికి సంబంధించి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చేరేందుకు రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఇందులో భాగంగా బండి ఆత్మకూరు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ సయ్యద్ అబ్దుల్ రఫీ గురువారం విలేకరులతో మాట్లాడారు. 2024 - 25 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పాసైన విద్యార్థులు మోడల్ స్కూల్లో ఇంటర్లో చేరేందుకు ఈనెల 17 నుంచి మే 22 లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తు చేసుకోదలచిన విద్యార్థులు ప్రవేశ రుసుము చెల్లించాల్సి ఉంటుందన్నారు. వీరిలో ఓసి, బిసి, ఈడబ్ల్యూ ఎస్ రూ 200లు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ 150 రూపాయల ప్రకారం ప్రవేశ రుసుము చెల్లించాల్సి ఉంటుందన్నారు. కాగా పదో తరగతి మార్కుల జాబితా ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం విధించిన నిబంధనలు, రిజర్వేషన్ ప్రకారం ప్రవేశాలు జరుగుతాయన్నారు. ఈ సదా అవకాశాన్ని మండలంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ కోరారు.



ప్రిన్సిపల్ సయ్యద్ అబ్దుల్ రఫీ

# నాటు సారా తయారీ మనేస్తాం,చెంచులతో ప్రమాణాలు,చేయిస్తున్న,ఎక్సేంజ్ అధికారులు

**నాటు సారా తయారుచేసిన విక్రయించిన కేసులు నమోదు చేస్తాం**



**పాణ్యం ,ప్రతినిధి, మార్చి13,ప్రజా రిపబ్లిక్ న్యూస్:** గ్రామాలలో వాగుల వెంట పరివాహక ప్రదేశాలలో నాటుసార తయారుచేసిన విక్రయించిన సంబంధి వ్యక్తులపై కేసులను నమోదు చేస్తామని ఎక్సైజ్ డిఎస్పి రాముడు తెలిపారు. గురువారం స్థానిక చెంచు కాలనీలో సర్పంచి పల్లవి అధ్యక్షతన నవోదయం కార్యక్రమం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ నాటు సారా సేవించడం వల్ల ఎన్నో దుష్ప్రయోజనాలు ఉన్నాయని, అదే విధంగా అమ్మిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని, గతంలో చేసిన వారి కేసులు ఇంకా అదే విధంగా ఉండాయని వాటిని ప్రోత్సహించిన వారికి కూడా శిక్షలు తప్పవు అని తెలిపారు. ప్రభుత్వము గిరిజనుల కోసం ఎన్నో సంక్షేమ ఉపాధి కార్యక్రమాలను ఏర్పాటు చేసిందని, ప్రభుత్వ పరంగా వచ్చేటువంటి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకొని వాటిని లబ్ధి పొందాలని సూచించారు. సంక్షేమ అభివృద్ధి కొరకు తమ వంతు కృషి కూడా ఈ గిరిజన ప్రజలకు అందించేందుకు ఎల్లవేళలా ముందుంటామని డిఎస్పి తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ కృష్ణమూర్తి,లక్ష్మణరావు, కృష్ణమూర్తి, ఎస్సైలు బ్రహ్మయ్య, అఖిల, పాణ్యం ఏ ఎస్ ఐ నరసింహులు, వీఆర్వో శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి, మాజీ జెడ్పిటిసి నారాయణమ్మ పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనే లక్ష్యం

## -స్థాయి సంఘ సమావేశంలో మేయర్ బి.వై. రామయ్య

## -10 అజెండాలకు ఆమోదముద్ర - రూ.2.06 కోట్ల వినియోగానికి పచ్చజెండా







**కర్నూలు ప్రతినిధి మార్చి13(రిపబ్లిక్ న్యూస్)**
నగరంలో మౌలిక వసతుల కల్పనే తమ ప్రధాన లక్ష్యమని నగర మేయర్ బి.వై. రామయ్య అన్నారు. గురువారం నగరపాలక కార్యాలయంలో స్థాయి సంఘ సమావేశం నిర్వహించారు. 10 తీర్మానాలను, సాధారణ నిధుల నుండి రూ.2.06 కోట్ల నిధుల వినియోగానికి పచ్చజెండా ఊపారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. ప్రజా విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకొని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తూ, ప్రాధాన్యత క్రమంలో నిధులు కేటాయిస్తున్నామన్నారు. సభ్యులు లేవనెత్తిన పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.
సమావేశంలో కమిషనర్ యస్.రవీంద్ర బాబు, సభ్యులు యునూస్, క్రాంతి కుమార్, జుబేర్, విక్రమసింహా రెడ్డి, మేనేజర్ యన్.చిన్నరాముడు, ఆరోగ్య అధికారి డాక్టర్ కే.విశ్వేశ్వర్ రెడ్డి, యస్ఈ రాజశేఖర్, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ ఇశ్రాయేలు, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, అకౌంట్స్ ఆఫీసర్ చండి ప్రసాద్, ఎగ్జామినర్ సుబ్రమణ్యం, ఎంఈలు శేషసాయి, సత్యనారాయణ, సీ3 జి.ఎం. శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

**ఆమోదించిన తీర్మానాలు:-**
1. 91 మంది క్లాప్ ఆటోల డ్రైవర్లకు మూడు నెలల బకాయిలు రూ.32.76 లక్షలను చెల్లించేందుకు పచ్చజెండా ఊపారు.
2. రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి బి.సి. జనార్ధన్ రెడ్డి లేఖ, ప్రజల కోరిక మేరకు దామోదరం సంజీవయ్య (చెక్‌పోస్ట్) నుండి గుంటూరు వెళ్ళు రహదారి విస్తరణ వెడల్పును 120 అడుగుల నుండి 100 అడుగులకు మార్పు చేయుటకు, బాధితులకు టిడిఆర్ బాండ్ల జారీ, ఆర్ అండ్ బి శాఖ నుండి నష్టపరిహారం అందించుటకు అనుమతులు ఇచ్చారు.
3. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఉత్తర్వుల మేరకు పెద్దపాడు, ఏ.నాగలాపురం గ్రామాలకు 128 సర్వే నెంబర్ నందు 1.08 సెంట్ల భూమిని స్మశానానికి కేటాయిస్తూ ఆమోదించారు.
4. కాల పరిమితి ముగిసిన కొండారెడ్డి బురుజు సమీపంలోని పూల మార్కెట్‌ను టెండర్ ద్వారా ఇప్పటివరకు వ్యాపారం నిర్వహించుకుంటున్న అసోసియన్ వారి విజ్ఞప్తి మేరకు మరో మూడేళ్లు లీజుకు ఇచ్చేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.
5. బుధవారపేట నందు హిందూ స్మశాన వాటికలో మౌలిక సదుపాయాల కల్పన రూ.50 లక్షలు కేటాయించారు.
6. 41వ వార్డు సిద్దార్థ హోమ్స్ వద్ద రూ.15 లక్షలతో మురుగు కాలువల నిర్మాణానికి టెండర్ పిలుచుటకు ఆమోదం తెలిపారు.
7. రాజ్‌విహార్ సమీపంలోని ఎల్లమ్మ గుడి నుండి బాపూజీ నగర్ వరకు హంద్రీ ఒడ్డున రహదారి నిర్మాణానికి రూ.50 లక్షలు కేటాయించారు.
8. పార్కుల నిర్వహణకు సంబంధించి కాలపరిమితి ముగిసిన కాంట్రాక్టర్ ద్వారా పనిచేస్తున్న 5 మంది సిబ్బందిని మరో నాలుగు నెలల పాటు, మరో 11 మందిని మూడు నెలల పాటు కాలపరిమితి పొడిగింపునకు అవసరమైన రూ.8.70 లక్షలు కేటాయింపునకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.
9. చెక్‌పోస్ట్ నుండి ఎఫ్.సి.ఐ. కాలనీ, లేపాక్షి కాలనీల మీదుగా దిన్నెదేవరపాడు రహదారికి అనుసంధాన అయ్యే బిటి రహదారి విస్తరణ పనులను చేపట్టుటకు రూ.50 లక్షలు కేటాయించారు.

# (ఇండియన్ ఆర్మీ)అగ్నివీర్ సిబ్బంది నియామకాల కొరకు నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోండి

**:-ముడియాల.వెంకటరమణారెడ్డి (మాజీ సైనికుడు , సమాజ సేవకుడు)**



పాములపాడు మార్చి 13 రిపబ్లిక్ న్యూస్:-ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్, గుంటూరు ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాలకు చెందిన అభ్యర్థుల కోసం (ఇండియన్ ఆర్మీ)అగ్నివీర్ సిబ్బంది నియామకాలు 2025-26 కొరకు నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవాలని పాములపాడు మండలంలోని, కృష్ణానగర్ గ్రామానికి చెందిన మాజీ సైనికుడు , సమాజసేవకుడు ముడియాల. వెంకటరమణారెడ్డి విలేకరుల సమావేశంలో తెలియజేశారు.ఈ సందర్భంగా ఇండియన్ ఆర్మీ మాజీ సైనికుడు, సోషల్ వర్కర్ ముడియాల.వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ వివిధ కేటగిరీల అగ్నివీర్ల నియామకం కోసం www.joinindianarmy.nic.in ద్వారా నమోదు చేసుకోవచ్చు. నమోదుకు చివరి తేదీ ఏప్రిల్-10, 2025 అని అన్నారు. ఒక అభ్యర్థి ఇప్పుడు రెండు వేర్వేరు అగ్నివీర్ కేటగిరీలకు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. ఆన్‌లైన్ ఉమ్మడి ప్రవేశ పరీక్ష (సీఈఈ) మొట్టమొదటిసారిగా తెలుగుతో సహా 13 వేర్వేరు భాషల్లో నిర్వహించబడుతోందనీ అన్నారు. అదనంగా, 1.6 కిలోమీటర్ల పరుగు సమయాన్ని 06 నిమిషాలు 15 సెకన్లకు పెంచడం జరిగిందన్నారు. అన్ని కేటగిరీలకు సంబంధించిన ఎన్‌సీసీ 'ఎ', 'బి' , 'సి' సర్టిఫికెట్ కలిగిన వారికి మరియు ప్రతిభావంతులైన క్రీడాకారులకు, అలాగే అగ్నివీర్ టెక్నికల్ కేటగిరీ కోసం ఐటిఐ/డిప్లొమా అర్హత కలిగిన అభ్యర్థులకు అదనపు మార్కులు కూడా ఇవ్వబడతాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని, గుంటూరు, కర్నూలు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, అనంతపురము, వైఎస్ఆర్ కడప, ప్రకాశం, చిత్తూరు, బాపట్ల, పల్నాడు, నంద్యాల, తిరుపతి, అన్నమయ్య మరియు శ్రీ సత్యసాయి జిల్లాలకు చెందిన ఆసక్తిగల అభ్యర్థులందరూ అగ్నివీర్ జనరల్ డ్యూటీ, అగ్నివీర్ టెక్నికల్, అగ్నివీర్ కార్యాలయ సహాయకులు/స్టోర్ కీపర్ టెక్నికల్ మరియు అగ్నివీర్ వృత్తి నిపుణుల పోస్టుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు.
నియామక ప్రక్రియ పూర్తి పారదర్శకంగా ఉంటుందనీ అన్నారు. కావున, అగ్నివీర్‌గా సైన్యంలో నియామకం కోసం దళారులకు డబ్బులు ఇచ్చి మోసపోవద్దని అన్నారు. మరిన్ని వివరాలకు మీ జిల్లా కేంద్రంలో ఉన్న ఆర్మీ కార్యాలయంలో గాని,కర్నల్ పునీత్ కుమార్,డైరెక్టర్,ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్,గుంటూరు జిల్లా వారిని గాని సంప్రదించవచ్చు అన్నారు.

# జిల్లా ప్రజలందరికీ హోళీ పండుగ శుభాకాంక్షలు

**-మత సామరస్యం పాటిస్తూ సంతోషకర వాతావరణంలో హోళి పండగ జరుపుకోవాలి.**

**-ఎదుటివారి మనోభావాలు దెబ్బతినేలా ఇబ్బంది కలిగించవద్దు.**

**- జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్**



**కర్నూలు ప్రతినిధి మార్చి 13 (రిపబ్లిక్ న్యూస్)**
కర్నూల్ జిల్లా ప్రజలందరికీ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ హోళీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.
ప్రజలందరూ మత సామరస్యం పాటిస్తూ సంతోషకర వాతావరణంలో హోళి పండగ జరుపుకోవాలని సూచించారు. ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా పండుగ జరుపుకోవాలన్నారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలి అని ఎస్పి గారు విజ్ఞప్తి చేశారు.

# వడ దెబ్బ నివారణ చర్యలు



**కర్నూలు ప్రతినిధి**
**మార్చి 13 (రిపబ్లిక్ న్యూస్)**
జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి వడ దెబ్బ నివారణ చర్యల గురించి ఒక ప్రకటనలో తెలియచేస్తూ ప్రజలు ఉదయం 11 గంటలలోపు తమ పనులు ముగించుకొని నీడగల ప్రదేశాలలో ఉండాలని , తప్పని సరిగా బయట ఎండలో వెళ్ళివలసినచో గొడుగు, టోపీ, లేదా తలపై టవల్ పెట్టుకుని మరియు కాళ్ళకు చెప్పులు ధరించి వెళ్లాలని, వెంట నీళ్ల బాటిల్ తీసుకుని గంట గంటకు నీళు త్రాగాలని లేనిచో శరీరం లోని నీరు మరియు లవణాలు చెమట రూపంలో ఆవిరి అయిపోయి శరీరం నీరసం తో వడబ్బకు గురవుతారని తెలిపారు. వడదెబ్బకు గురియైన వ్యక్తిని త్వరగా నీడగల ప్రదేశానికి మార్చాలని మరియు చల్లని గాలి తగిలేటట్లు చూడలని ,దుస్తులు వదులు చేసి , చల్లని నీటిలో ముంచిన బట్టతో తరచుగా శరీరం తుడవాలని , ఓ.ఆర్.యస్ ద్రావణం లేదా చిటికెడు ఉప్పు ,చక్కర కలిపిన నీటిని / మజ్జిగ త్రాగించాలని , వీలైనంత త్వరగా వడదెబ్బకు గురియైన వ్యక్తిని దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువెల్లి వైద్య సహాయం అందించే ఏర్పాటు చేయాలని తెలిపారు. ఓ.ఆర్.యస్ పాకెట్లు అన్ని సచివాలయాలు , హెల్త్ అండ్ వేల్నేస్ సెంటర్స్ , ప్రాథమిక మరియు పట్టణ ఆరోగ్య కేంద్రాలలో అందుబాటులో ఉండునని తెలిపారు. తదుపరి మాట్లాడుతూ ముఖ్యంగా పరీక్షలకు సన్నద్ధం అవుతున్న విద్యార్థులు తరచుగా పరిశుభ్ర మైననీరు త్రాగాలని , ఎండలో తిరగరాదనీ , బయట అమ్మే కూల్ డ్రింక్స్ మరియు జంక్ ఫుడ్స్ తినరాదని , ఒక వేళ వడ దెబ్బ లక్షణాలు ఉన్నట్లైతే వెంటనే సమీప ఆరోగ్య కేంద్రానికి తీసుకువెల్లి చికిత్స అందునట్లు చూడాలని తెలిపారు.ముఖ్యంగా చిన్నారులు , గర్భిణీ స్త్రీలు , భాలింతలు మరియు వృద్ధులు వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్త వహించాలని పిలుపునిచ్చారు.

# వెబ్ డిజైనింగ్ మరియు డెవలప్మెంట్ పై అవగాహన




**పాణ్యం, ప్రతినిధి, మార్చి,13,ప్రజా రిపబ్లిక్ న్యూస్:** స్థానిక శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్-ఎస్ యూనిట్, డేటా సైన్స్ విభాగము మరియు ఐఐసీ ఆధ్వర్యంలో వెబ్ డిజైనింగ్ మరియు డెవలప్మెంట్ పై అవగాహన సదస్సును బండి ఆత్మకూర్ ఏపీ మోడల్ స్కూల్ నందు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం వి సుబ్రహ్మణ్యం తెలిపారు.
ప్రస్తుతం ఉన్న టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకొని సాఫ్ట్ వేర్ రంగంలో రాణించాలని తెలిపారు. వెబ్ సైట్ రూపకల్పన, యూజర్ అనుభవం పై దృష్టి సారించి వెబ్ అప్లికేషన్ ల పనితీరును ప్రోగ్రామింగ్ మరియు కోడింగ్ ద్వారా నిర్మించవచ్చని తెలిపారు. హెచ్ టి ఎమ్ ఎల్, సిఎస్ఎస్ మరియు జావా స్క్రిప్ట్ వంటి కోడింగ్ భాషలను ఉపయోగించి వెబ్ సైట్ లను రూపొందించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డేటా సైన్స్ విభాగంలో మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు కోడింగ్ పై అవగాహన కల్పించారు. వెబ్ సైట్ నుండి డౌన్లోడ్ చేయడం, ఫొటోస్ అప్లోడ్ చేయడం వంటి వాటిని స్థానిక విద్యార్థులచే చేయించారు. ఈ కార్యక్రమం లో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అబ్దుర్ రఫీ, ఉపాధ్యాయులు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ సాదియా ఫాతిమా, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ నాగరాజు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# శాస్త్రోక్తంగా 16 రోజుల పండుగ


మలి రథం కార్యక్రమంలో భక్తుల దృశ్యం

**బండి ఆత్మకూరు, మార్చి 13, (రిపబ్లిక్ న్యూస్):-** నల్లమల అటవీ ప్రాంతంలోని శ్రీ గంగా ఉమా సమేత ఓంకార సిద్దేశ్వర స్వామి వారు వెలసిన ఓంకార క్షేత్రంలో 16 రోజుల పండుగ శాస్త్రోక్తంగా జరిగింది. మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ఓంకార క్షేత్రంలో స్వామి అమ్మవారి కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగిన విషయము తెలిసిందే. ఈ క్రమంలో అనాది కాలం నుంచి 16 రోజుల పండుగ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. దీంతో ఆలయ కార్య నిర్వహణ అధికారి నాగప్రసాద్, అర్చకులు మల్లికార్జున రాములు భక్తులతో కలిసి గురువారం ప్రత్యేక పూజలతో 16 రోజుల పండుగ జరిపారు. తర్వాత ఆలయ ఆవరణలో ఉన్న రథంను తిరిగి యధా స్థానంలోకి తీసుకు వెళ్లేందుకు మలి రథము కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## - ఎస్సై జగన్ మోహన్


ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై జగన్మోహన్

**బండి ఆత్మకూరు,మార్చి 13, (రిపబ్లిక్ న్యూస్):-** ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై జగన్మోహన్ సూచించారు. గురువారం మండల పరిధిలోని జి సి పాలెం గ్రామంలో ఆయన ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రస్తుతం విపరీతమైన సోషల్ మీడియా వినియోగంతో కొంతమంది అనర్థాలు కొన్ని తెచ్చుకుంటున్నారని ఆయన తెలిపారు. ముఖ్యంగా మొబైల్ ఫోన్లో అనవసరమైన లింకులు ఓపెన్ చేసి ఇబ్బందులు పడాల్సి వస్తుందని చెప్పారు. వాటి విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే మోటార్ సైకిల్ పై వెళ్లేటప్పుడు తలకు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం నూతన వాహన చట్టాన్ని ప్రవేశ పెట్టిందని ఈ చట్టాన్ని ఎవరు ఉల్లంఘించిన చర్యలు తప్పమన్నారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. అంతేకాకుండా చిన్నచిన్న సమస్యలకు గొడవలు చేసుకుని జీవితాలు నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ చిన్న లింగారెడ్డి, స్థానిక నాయకులు, ప్రజలు తదితరులు ఉన్నారు.

# కృష్ణ నంది ఆలయ అభివృద్ధికి కలెక్టర్ చర్యలు


కృష్ణ నందిలో కోనేరు పరిశీలిస్తున్న ఆర్డబ్ల్యూఎస్ అధికారి లక్ష్మీనరసింహ

**బండి ఆత్మకూరు ,మార్చి 13, (రిపబ్లిక్ న్యూస్):-**
నవనందుల్లో ప్రధానమైన విష్ణు నందీశ్వర దేవస్థానం కృష్ణ నంది క్షేత్ర అభివృద్ధికి నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి ఘనియా చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఆమె క్షేత్రంలోని కోనేరు పునరుద్ధరణకు అంచనా వేసి నివేదికలు పంపాల్సిందిగా ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ లక్ష్మీనరసింహ గురువారం క్షేత్రాన్ని సందర్శించి కోనేరును పరిశీలించారు. కోనేరులో పేరుకుపోయిన మురుగు తొలగించి భక్తులకు కోనేరు వినియోగంలోకి తెచ్చే విధంగా అవసరమైన నిధులు సమకూర్చేందుకు జిల్లా కలెక్టర్ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన చెప్పారు. ఇందులో భాగంగా కోనేరు పరిశీలించడం జరిగిందన్నారు. కాగా ఆమె ఇటీవల క్షేత్రాన్ని సందర్శించి స్వామి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ క్రమంలో భక్తులు, కోనేరు విశిష్టత గుడి ప్రాముఖ్యతను వివరించి వాటి అభివృద్ధికి చర్యలు తీసుకోవాల్సిందిగా విన్నవించారు. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ ఆలయ అభివృద్ధికి చర్యలు చేపట్టడంపై భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఆయన వెంట స్థానిక నాయకులు పల్లె సోమశేఖర్ రెడ్డి, వెంకటాపురం శ్రీనివాసులు, ఆదిలక్ష్మి రెడ్డి తదితరులు ఉన్నారు.

# ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులే మానవాళి ఆరోగ్యానికి రక్ష...

## ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి... భూమి సారవంతంగా ఉండే చర్యలు చేపట్టాలి... జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య...

**కర్నూలు ప్రతినిధి, మార్చి 13:-(రిపబ్లిక్ న్యూస్)** ప్రకృతి వ్యవసాయం పై ప్రతి ఒక్కరు దృష్టి సారించాలని , ప్రకృతి వ్యవసాయమే మన ఆరోగ్యానికి రక్ష అని జిల్లాస్థాయి ప్రకృతి వ్యవసాయ ఖరీఫ్ పంటలు2025-26 సమీక్ష సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య తెలియజేశారు. గురువారం ఉదయం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో వ్యవసాయం మరియు అనుబంధ శాఖల తో ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళిక 2025-26 రైతు సాధికార సంస్థ- ప్రకృతి వ్యవసాయం పై జిల్లా స్థాయి సమన్వయ సమావేశం లో జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య పాల్గొని సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు.

జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... ఇపుడు వ్యవసాయం ఖరీదైన క్రిమిసంహార మందులు మరియు ఎరువులతో జరుగుతున్నది అని దీనివల్ల ఆ విష ప్రభావం ఉత్పత్తి అయ్యే పండ్లు, కూరగాయలు మరియు ఆహార దినుసులలో కి ప్రవేశిస్తున్నది. ఆ విధమైన ఆహారాన్ని మనము తీసుకోవడము వలన మన ఆరోగ్యం వివిధ అనారోగ్యాల వలన చెడిపోతున్నది. అలాగే నేల కూడా విషతుల్యమై పంటలు సరిగా పండని నిస్సారమైన భూములుగా మారిపోతున్నాయి. దీన్ని నివారించడానికి మనము ప్రకృతి వ్యవసాయాన్ని






ప్రోత్సహించవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని తెలియజేశారు. కావున అన్ని వ్యవసాయ శాఖలకు చెందిన సిబ్బంది గ్రామస్థాయిలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించి వారికి కావలసిన విషయపరిజ్ఞానాన్ని అందజేసి వారు తక్కువ ఖర్చుతో జీవామృతాలు మరియు మంచి విత్తనాలతో పంటలు పండించే విధానాన్ని రైతులకు అందజేయవలసిందిగా కోరారు. జిల్లా లో ఎంత మంది రైతులు ఉన్నారు , ఎంతమంది ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారు అన్న వివరాలు సేకరించుకొని ప్రకృతి వ్యవసాయం చేయడానికి అందరిని ప్రేరేపించి ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులు తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రకృతి వ్యవసాయం చేసే చర్యలు ముఖ్యంగా వివరించి ప్రోత్సహించవలసిందిగా కోరారు. అంతకుముందు జిల్లా వ్యవసాయ అధికారిని వరలక్ష్మి మాట్లాడుతూ... 2016లో రైతు సాధికారత సంస్థను ప్రారంభించారు. అప్పటినుండి రసాయనాలు వాడకుండా వ్యవసాయం చేయటం, నీటిని పొదుపుగా వాడటం, విత్తనం నాటిన నుండి తిరిగి విత్తనం ఉత్పత్తి వచ్చేంతవరకు తీసుకోవలసిన చర్యలు, సూచనలు ప్రకృతి వ్యవసాయంలో ప్రదర్శిస్తూ విషరహితమైన వ్యవసాయ ఉత్పత్తులు అందించడమే లక్ష్యంగా సిబ్బంది కృషి చేస్తున్నారని, అది కొనసాగిస్తూ ఇప్పుడు ఆ సంఖ్యను గణనీయంగా పెంచే చర్యలు తీసుకోవాల్సిందిగా సిబ్బందిని కోరారు. ఈ సమావేశాన్ని పురస్కరించుకొని డి ఆర్ డి ఎ పిడి రమణారెడ్డి మాట్లాడుతూ... ప్రకృతి వ్యవసాయ పద్ధతులు ఇప్పుడు ప్రచారం చేస్తూ గ్రామీణ ప్రాంతాలలో గణనీయంగా ప్రకృతి వ్యవసాయదారుల సంఖ్యను పెంచుకోవడం చాలా అవసరం అని తెలియజేశారు. గతంలో అధిక ఉత్పత్తుల కొరకు కెమికల్స్ వాడి నేలను నిస్సారవంతం చేశామని ఇప్పుడు సరిదిద్దుకోవలసిన అవసరం ఏర్పడిందని అందరూ ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేస్తున్నారని తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమం గ్రామం స్థాయిలో చేసి అతి తక్కువ పెట్టుబడులతో ప్రకృతి వ్యవసాయం చేసే విధంగా సిబ్బంది కృషి చేయాలని కోరారు. కర్నూలు జిల్లాలో 1,15,000 మంది మహిళా సంఘం సభ్యుల వారిని పెరటి తోటలు (కిచెన్ గార్డెన్స్ )వైపు ఆకర్షించే లక్ష్యాన్ని చేరుకోవాలని అందుకు అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తడకనపల్లె కు చెందిన జుబేదా బేగం ప్రకృతి వ్యవసాయం(పాల ఉత్పత్తులు )మరియు ఉల్లిపాయల ప్రాసెసింగ్ ద్వారా నెలకు దాదాపు 50 వేల రూపాయలు , గూడూరు కు చెందిన బత్తిన లక్ష్మి దాదాపు 40 వేల రూపాయలు సంపాదిస్తున్నట్టు తెలిపారు .బత్తిన లక్ష్మి ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు ప్రపంచ మహిళా దినోత్సవం రోజున ప్రకృతి వ్యవసాయం చేస్తున్నందుకు మార్కాపురం సభలో సన్మానించారు. చాకలి పుల్లయ్య నేషనల్ వైడ్ అవార్డు సాధించారు. మల్లికార్జున న్యాచురల్ ఫార్మింగ్ మార్కెటింగ్ వలన బెంగుళూరు మిల్లెట్ %ఢ% ఆర్గానిక్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఫెయిర్ సమావేశానికి హాజరయ్యారు. వీరిని జిల్లా జాయింట్ కలెక్టర్ అభినందించారు. ఈ సమావేశానికి ఏపీఎంఐపి పిడి ఉమామహేశ్వరమ్మ, హార్టికల్చర్ అధికారి రామాంజనేయులు, డిడి ఫిషరీస్ శ్యామల, ఏడి మార్కెటింగ్ నారాయణమూర్తి, అగ్రికల్చర్ ఆఫీసర్ లక్ష్మయ్య, డిఎల్ఎంపి, అగ్రికల్చర్ ఆఫీసర్లు, డిఆర్డిఏ ఏపీడీలు తదితరులు పాల్గొన్నారు.

# బోథ్, బజార్హత్నూర్ పోలీస్ స్టేషన్లో ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ

**కేసుల నమోదులో జాప్యం చేయవద్దు**

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.**

**ఘన్పూర్ చెక్పోస్ట్ ను పరిశీలించిన జిల్లా ఎస్పీ**

**సిబ్బంది కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించేలా చూడాలి.**






**ఆదిలాబాద్ జిల్లా న్యూస్ మార్చి 13 (రిపబ్లిక్ న్యూస్)**

కేసుల నమోదులో చాప్యం చేయకుండా సక్రమంగా కేసుల నమోదు చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలియజేశారు. ఆదిలాబాద్ జిల్లాలోని బోథ్ మరియు బజార్హత్నూర్ పోలీస్ స్టేషన్లో జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. బోథ్ పోలీస్ స్టేషన్ నందు ఒక మొక్క నాటి పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్లో ఉన్న వాహనాలపై వాటి స్థితిగతులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఎస్పీ పోలీస్ స్టేషన్లో నమోదు అవుతున్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ, ప్రతి ఒక్క ఫిర్యాదును ఆన్లైన్లో, ఆఫ్లైన్లో నమోదు చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో వారీగా ఉన్న రౌడీ షీటర్ లను మరియు సస్పెక్ట్ షీట్లను ఓపెన్ చేసి వారిని నిరంతరం తనిఖీ చేస్తూ ఉండాలని తెలియజేశారు. ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు జాగ్రత్తలు చేపడుతూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రిసెప్షన్ సెంటర్ నందు వచ్చే వారి సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా సిబ్బందిని కేటాయించి బాధితులకు తగు న్యాయం చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్లలో ఉండే సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించేలా చూసుకోవాలని తెలిపారు. కేసుల నమోదు ఎటువంటి జాప్యం లేకుండా ఉండాలని తెలిపారు. ఘన్పూర్ చెక్ పోస్ట్ ని పరిశీలించి వాహనాల రాకపోకలు గమనించారు, అదేవిధంగా మహారాష్ట్రతో సరిహద్దుతో ఉన్నందున దొంగలు వచ్చే అవకాశం ఉన్నందున అప్రమత్తతో ఉండాలని తెలిపారు. నూతన పోలీసు సిబ్బందికి అన్ని రకాల విధులను కేటాయిస్తూ వారిని అని రంగాలలో నిష్ణాతులను చేసే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, బోథ్ సర్కిల్ సీఐ ఏ వెంకటేశ్వర్లు, బోథ్ మరియు బజార్హత్నూర్ ఎస్సై ఎల్ ప్రవీణ్, ఏ అప్పారావు, పిఎస్ఐ రాజశేఖర్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా హెూలీ పండుగను జరుపుకోవాలి

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.**

**జిల్లా వ్యాప్తంగా ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ చెక్ పోస్టులు.**

**నదులు, వాగులు, చెరువులలో ఈతరాని వారు వెళ్లకూడదు**

**ఇతరుల అనుమతి లేకుండా రంగులను పుయ్యరాదు**

**వాహనం నడిపే క్రమంలో రంగులను వేయకూడదు**

**తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలపై జాగ్రత్తలు వహించాలి.**



ఆదిలాబాద్ జిల్లా న్యూస్ మార్చి 13 (రిపబ్లిక్ న్యూస్):-రేపు హెూలీ పండుగ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా యువత విద్యార్థులు ప్రజలకు సంబంధించి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ పలు సూచనలు తెలియజేశారు. మొదటగా జిల్లా ప్రజలకు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా పండుగను నిర్వహించుకోవాలని తెలిపారు. యువత, విద్యార్థులు మద్యం సేవించి వాహనాలను నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు వహించాలని తెలిపారు. నదులు, వాగులు, చెరువులలో ఈత రాని వారు వెళ్లకుండా ఉండడం శ్రేయస్కరమని తెలియజేశారు. వాహనాలు నడిపే వారిపై రంగులు చల్లుతూ ఇబ్బందులు కలిగించకూడదని తెలిపారు. ఇతరుల అనుమతి లేకుండా రంగులను పూయరాదని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ చెక్పోస్టును ఏర్పాటు చేసి మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని నియంత్రించడం జరుగుతుందని తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు. యువత రాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ లాంటివి చేయకుండా తల్లిదండ్రులు గమనించాలని సూచించారు. సహజసిద్ధమైన రంగులను ఉపయోగించడం శ్రేయస్కరమని తెలియజేశారు.

# సిఎం చంద్రబాబుతో నాగం భేటీ

**అమరావతి,మార్చి 13 (రిపబ్లిక్ న్యూస్)** మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత నాగం జనార్ధన్‌రెడ్డి ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని మర్యాదపూర్వకంగా కలిశారు. చాలాకాలం తర్వాత చంద్రబాబును ఏపీ అసెంబ్లీలో గురువారం కలువడంతో నాగంను చంద్రబాబు ఆత్మీయంగా పలకరించారు. నాగం గారు ఎలా ఉన్నారు ? ఆరోగ్యం ఎలా ఉంది? కలిసి చాలారోజులైంది. పిల్లలు ఏం చేస్తున్నారంటూ బాబు ఆరా తీశారు. ఆరోగ్యం కాపాడుకోవాలని సూచించారు. ఓబులాపురం మైనింగ్‌కు సంబంధించి ఉమ్మడి ఏపీలో అప్పటి తెలుగుదేశం నేతలపై కేసులు నమోదైన విషయం తెలిసిందే. కేసుల విచారణలో భాగంగా విజయవాడ ప్రజాప్రతినిధుల కోర్టుకు నాగం హాజరయ్యారు. ఈ క్రమంలోనే నాగం అసెంబ్లీలోని సీఎం చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఉమ్మడి రాష్ట్రంలోని కేసులను ఎట్టకేలకు కొట్టివేయడంపై బాబు చంద్రబాబు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. ఇద్దరు నేతలు ఉమ్మడి ఏపీలో చేసిన పోరాటాలపై చర్చించారు. నాగం ÷ర్ బ్రాండ్‌గా ఉండేవారని, పార్టీ ఆదేశిస్తే దూసుకెళ్లేవారని బాబు పేర్కొన్నారు. నాల్గోసారి బాబును సీఎంగా చూడడం సంతోషాన్ని ఇచ్చిందని నాగం పేర్కొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలు బాగుండాలని.. తెలుగు ప్రజలు అన్నిరంగాల్లో విజయం సాధించాలన్నదే తన అభిమతమని నాగం తెలిపారు.



# పెన్షన్లపై మండలిలో చర్చ 2లక్షల వరకు తగ్గించారని తోట ఆరోపణ

**-తిప్పికొట్టిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్**

**అమరావతి,మార్చి 13 (రిపబ్లిక్ న్యూస్)** ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో భాగగా గురువారం మండలిలో ప్రశ్నోత్తరాలు సమయంలో సామాజిక పెన్షన్ల సంఖ్య తగ్గింపుపై ఆసక్తికర చర్చ జరిగింది. వివిధ కారణాలతో పెన్షన్లను తొలగించారని, దాదాపు రెండు లక్షల పెన్షన్లు తగ్గించారని వైసీపీ సభ్యులు తెలిపారు. వైసీపీ హయంల 13 లక్షల వరకు కొత్త పెన్షన్లు ఇచ్చామని చెప్పుకొచ్చారు. వైసీపీ సభ్యుల ప్రశ్నలకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ధీటైన సమాధానం ఇచ్చారు. పెన్షన్లు ఇచ్చిందే ఎన్టీఆర్ అంటూ మంత్రి గుర్తు చేశారు. రెండు లక్షల పెన్షన్లు తగ్గించారని.. దివ్యాంగుల పెన్షన్లను కూడా తగ్గించేశారని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అన్నారు. వివిధ కారణాలతో పెన్షన్లు తొలగిస్తున్నారన్నారు. పేదలకిచ్చే పెన్షన్ల విషయంలో భూతద్దంలో చూడాల్సిన అవసరం లేదని చెప్పుకొచ్చారు. వైసీపీ వాళ్ళెవరికి పని చేయవద్దని సీఎం చంద్రబాబే చెప్పారంటూ వ్యాఖ్యలు చేశారు. 14 వేల పెన్షన్లు తగ్గించినట్లు చెబుతున్నారని కానీ.. ప్రభుత్వం ఇచ్చిన లెక్కలు చూస్తే రెండు లక్షల పెన్షన్లు తగ్గించినట్లు అర్థం అవుతుందని వైసీపీ సభ్యుడు రమేష్ యాదవ్ అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత కొత్త పెన్షన్లు ఇచ్చారా లేదా అని అడిగారు. వైసీపీ హయాంలో ఐదేళ్లలో 13 లక్షల కొత్త పెన్షన్లు ఇచ్చామని రమేష్ తెలిపారు. పెన్షన్ల తొలగింపులో ఏ విధానాలు పాటిస్తున్నారని మరో సభ్యుడు మొండితో అరుణ్ కుమార్ ప్రశ్నించారు. పదిహేను రోజుల్లో దివ్యాంగుల సర్టిఫికెట్ ఇవ్వాలని కండిషన్ పెట్టారని, 13 పాయింట్లు వెరిఫికేషన్ చేస్తున్నారని అరుణ్ పేర్కొన్నారు. వైసీపీ సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమాధానం ఇస్తూ.. పెన్షన్లు ఇచ్చిందే ఎన్టీఆర్ అని చెప్పుకొచ్చారు. 200 నుంచి 1000, 1000 నుండి 2000 చేసింది టీడీపీయే అని గుర్తుచేశారు. 3000 నుంచి 4000 రూపాయలకు పెంచింది కూడా కూటమి ప్రభుత్వమే అని తెలిపారు. 13 శాతం జనాభాకు పెన్షన్ అందిస్తున్నామన్నారు. 2019 నుంచి 2024 వరకూ 24 లక్షల పెన్షన్లు తగ్గించారు. 13 పాయింట్ వెరిఫికేషన్ తాము చేయడం లేదని స్పష్టం చేశారు. రెండు లక్షల పెన్షన్లు తగ్గించామనేది అసత్యమన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత లక్షా ఎనభై వేల మంది చనిపోయారని తెలిపారు. 14 వేల పెన్షన్లు తొలగించిన వారిలో శాశ్వత వలసదారులే అధికంగా ఉన్నారన్నారు. గత ప్రభుత్వంలో అనర్హులకి పెన్షన్లు ఇచ్చారన్నారు. హెల్త్ పెన్షన్‌కు ఎప్పుడైనా అర్జీ పెట్టుకోవచ్చని తెలిపారు. కడప జిల్లాలో 3000పైగా దివ్యాంగుల పెన్షన్లున్నాయన్నారు. కలెక్టర్ వెర్గి÷ చేస్తే కేవలం 1300 మంది మాత్రమే అర్హులని తేలిందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వెల్లడించారు. ఇక ఆడబిడ్డ నిధి పథకం ఎప్పటి నుంచి అమలు చేస్తారంటూ వైసీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ప్రశ్నించారు.



# ఆమ్ ఆద్మీకి వరుస షాక్‌లు

## మనీష్ సిసోదియా, సత్యేందర్‌లపై ఎఫ్ఐఆర్ నమోదు

## రాష్ట్రపతి అనుమతి ఇచ్చినట్లు సమాచారం

**న్యూఢిల్లీ,మార్చి 13 (రిపబ్లిక్ న్యూస్)**ఆమ్ ఆద్మీ పార్టీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. తాజాగా ఆ పార్టీకి చెందిన ఇద్దరు కీలక నేతలపై కేసుల నమోదుకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అనుమతి ఇచ్చినట్లు సమాచారం. దిల్లీలోని పాఠశాలల్లో తరగతి గదుల నిర్మాణంలో రూ.1300 కోట్ల మేర కుంభకోణం జరిగిందనే ఆరోపణలపై మనీష్ సిసోదియా, సత్యేందర్‌లపై ఎఫ్ఐఆర్ నమోదుకు రాష్ట్రపతి అనుమతి ఇచ్చినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. దిల్లీలోని ప్రభుత్వ పాఠశాలల్లో పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంట్ 2400 తరగతి గదుల నిర్మాణంలో స్పష్టమైన అవకతవకలు ఉన్నట్లు కేంద్ర విజిలెన్స్ కమిషన్(సీవీసీ) 2020 ఫిబ్రవరి 17న ఓ నివేదికలో పేర్కొంది. ఈ క్రమంలోనే 2022లో దిల్లీ ప్రభుత్వ విజిలెన్స్ డైరెక్టరేట్ ఈ కుంభకోణం ఆరోపణలపై దర్యాప్తునకు సిఫారసు చేస్తూ ప్రధాన కార్యదర్శికి నివేదికను సమర్పించింది. ఈ నేపథ్యంలో కేజీవ్రాల్ హయాంలో మంత్రులుగా ఉన్న వీరిద్దరిపైనా ఎఫ్ఐఆర్ నమోదుకు రాష్ట్రపతి ఆమోదం తెలిపినట్లు సమాచారం. గతంలో మద్యం విధానం కేసులో సిసోదియా, మనీలాండరింగ్ కేసులో సత్యేందర్ జైన్ అరెస్టయ్యి ఆ తర్వాత బెయిల్‌పై విడుదలైన విషయం తెలిసిందే.

# ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటున్నాం

**నిరూపించుకోవాల్సిన అవసరం లేదు :**

**సీఎం రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్,**మార్చి 13 (రిపబ్లిక్ న్యూస్)** మేము ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలతోపాటు పార్టీలో కీలకంగా పనిచేసిన వారికి ఇచ్చిన మాటను నిబెట్టుకుంటున్నామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో టిక్కెట్లు రానివారికి అధికారంలోకి వచ్చిన తర్వాత న్యాయం చేస్తానని హామీ ఇచ్చానని.. అవన్నీ ఇప్పుడు అమలు చేస్తున్నట్లు రేవంత్ రెడ్డి తెలిపారు. గురువారం ఢిల్లీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడుతూ.. పార్టీ అనుబంధ విభాగాల్లో పని చేసిన వారికి ఒకేసారి 37 కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఇచ్చానన్నారు. అలాగే అద్దంకి దయాకర్, విజయశాంతి, శంకర్ నాయక్‌కు ఎమ్మెల్సీలు ఇచ్చామన్నారు. డీసీసీ అధ్యక్షులందరికీ పదవులు ఇచ్చామని తెలిపారు. గాంధీ కుటుంబంతో తనకు అనుబంధం అంతకు మించి ఉందని.. ఫొటోలు దిగి చూపించాల్సిన అవసరం లేదన్నారు. కేంద్ర కేబినెట్‌లో ఉన్న నిర్మలా సీతారామన్ గతంలో తమిళనాడుకు మెట్రో ప్రకటనలో కీలక పాత్ర పోషించారన్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాత్రం తెలంగాణ రాష్ట్రం అంశాలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. మామునూరు ఎయిర్‌పోర్టుకు 253 ఎకరాల భూసేకరణ పూర్తి చేస్తామన్నారు. మెట్రో, మూసీ ప్రాజెక్టులకు కేంద్రం అనుమతిస్తే సరిపోతుందని.. బ్యాంకులు రుణాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. తెలంగాణలో ఏప్రిల్ నెలలో మూడు రోజుల పాటు భారత్ సమ్మిట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. 60 దేశాల నుంచి అతిథులను ఆహ్వానిస్తున్నామన్నారు. దానికి కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి అనుమతి కావాలని.. అందుకే విదేశాంగ శాఖ మంత్రిని కలుస్తున్నట్లు తెలిపారు.



# సప్తగిరి పెళ్లికాని ప్రసాద్..




టాలీవుడ్‌లో కామెడీ బ్యాక్ డ్రాప్ లో తెరకెక్కిన సినిమాలకు ఎల్లప్పుడూ డిమాండ్ ఉంటుంది. ఇక అలాంటి జానర్‌లో మంచి కామెడీ టైమింగ్ ఉన్న సప్తగిరి ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం పెళ్లికాని ప్రసాద్. ఎప్పుడూ వెండితెరపై నవ్వులు పూయించే అతను, ఈసారి హీరోగా తనదైన స్టైల్‌లో ఫుల్ ఎంటర్టైన్మెంట్ అందించేందుకు సిద్ధమవుతున్నాడు. మార్చి 21న థియేటర్లలో ప్రేక్షకులను అలరించబోతున్న ఈ సినిమాకు అభిలాష్ రెడ్డి గోపిడి దర్శకత్వం వహించారు. ఇక లేటెస్ట్ గా విడుదలైన ట్రైలర్ సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది.ట్రైలర్ చూస్తే సినిమా ప్రధానంగా హీరోకు పెళ్లి కావట్లేదు అనే సున్నితమైన అంశాన్ని కామెడీగా చూపించబోతున్నట్లు కనిపిస్తోంది. 36 ఏళ్ల వయసులోనూ పెళ్లి కాకుండా మిగిలిపోయిన ఓ వ్యక్తి జీవితంలో ఎదురయ్యే పరిస్థితులను ఎంటర్టైన్మెంట్ గా రూపొందించారని అనిపిస్తోంది. పెళ్లి ఆలస్యం అవుతున్నప్పుడు కుటుంబ సభ్యులు చెప్పే మాటలు, సమాజం చూపే ప్రెజర్, పెళ్లి విషయంలో వచ్చే ఆశలు, భయాలు అన్నీ ట్రైలర్‌లోనే చూపించారు.ముఖ్యంగా సప్తగిరి నటన ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించేలా ఉంది. సినిమాలో కామెడీ మాత్రమే కాదు, కొంతవరకు సోషల్ సబ్జెక్ట్‌ను కూడా టచ్ చేశారు. పెళ్లి అనే అంశాన్ని చాలా మందిని ప్రభావితం చేసేలా కథను మలిచిన విధానం ఆసక్తిని రేకెత్తిస్తోంది. అలాగే, వధువు కుటుంబం వారి అంచనాలు, పెళ్లి సంబంధంలో తీసుకునే డిమాండ్లు వంటి అంశాలను చాలా హాస్యంగా ప్రెజెంట్ చేశారు.టెక్నికల్‌గా కూడా సినిమా ఆకట్టుకునేలా ఉంది. సుజాత సిద్ధార్థ్ సినిమాటోగ్రఫీ సినిమా టోన్‌కి బాగా నప్పింది. కామెడీ సినిమాలకు ముఖ్యంగా బ్యాగ్రౌండ్ స్కోర్ చాలా ముఖ్యం. ఈ విషయాన్ని గమనించి, శేఖర్ చంద్ర అదిరిపోయే సంగీతాన్ని అందించినట్లు ట్రైలర్‌లోనే అనిపిస్తోంది. ఎడిటింగ్ కూడా చాలా క్రిస్ప్‌గా ఉండేలా అనిపిస్తోంది. సినిమాకు సంబంధించిన విజువల్స్, నేపథ్య సంగీతం, డైలాగ్స్ అన్నీ కలిసి హిట్ గ్యారంటీ అనేలా ఉన్నాయి.


# కాలేజ్ రోజుల్లో ఎన్నో లవ్ ప్రపోజల్స్



టాలీవుడ్ హీరో నాగ చైతన్య, హీరోయిన్ శోభితా ధూళిపాళ ఎప్పట్నుంచో ప్రేమలో ఉన్నారని వార్తలొచ్చాయి. కానీ అప్పుడు మాత్రం తమ మధ్య ఎలాంటి బంధం లేదని చెప్తూ తమ ప్రేమను రహస్యంగానే ఉంచారు. మొత్తానికి గతేడాది డిసెంబర్ లో ఈ ప్రేమికులు ఇరు కుటుంబాలను ఒప్పించి, పెద్దల అంగీకారంతో పెళ్లి చేసుకుని ఒకటైన విషయం తెలిసిందే. నాగ చైతన్య శోభిత కంటే ముందు సినీ తార సమంతను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. కానీ వ్యక్తిగత మనస్పర్థల వల్ల పరస్పర అంగీకారంతో చై, సమంతలు విడాకులు తీసుకున్నారు. విడాకులు తీసుకున్న తర్వాత నుంచి చైతన్య, శోభితతో ప్రేమలో ఉన్నాడు. అయితే శోభిత, చైతన్య కంటే ముందు ఓ వ్యక్తిని ప్రేమించిందట. ఈ విషయాన్ని స్వయంగా శోభితానే ఓ ఇంటర్వ్యూలో వెల్లడించింది. తన స్కూల్ డేస్ లో శోభిత ఓ అబ్బాయిని ఇష్టపడిందట. కానీ ఆ అబ్బాయి మాత్రం అసలు శోభిత వైపే చూసేవాడు కాదట. అతని బిహేవియర్ చూసి తనకు చాలా బాధేసేదని చెప్పిన శోభిత, అతని చూపు తన వైపు తిప్పుకునేందుకు స్కూల్ లో వ్యాస రచన లాంటి పోటీలపై ఫోకస్ చేశానని తెలిపింది. ఆ పోటీల్లో టాపర్ గా నిలిస్తే అయినా ఆ అబ్బాయి తన వైపు చూస్తాడనుకుని ఆశతో శోభిత వాటిపై ఫోకస్ పెట్టిందట. అలా వాటిపై ఫోకస్ చేసే టైమ్ లో అతని గురించి పట్టించుకోవడం పూర్తిగా మానేశానని, క్రమంగా తన మెచ్యూరిటీ లెవెల్స్ పెరిగాయని శోభిత తెలిపింది. కాలేజ్ రోజుల్లో తనకు ఎన్నో లవ్ ప్రపోజల్స్ వచ్చాయని చెప్పిన శోభిత, తాను కూడా కొన్ని లెటర్స్ రాశానని చెప్పింది. అయితే అబ్బాయిల విషయంలో తన అభిరుచి అసలు బావుండేది కాదని చెప్పిన శోభిత మొత్తానికి అక్కినేని రాకుమారుడైన నాగ చైతన్యను పెళ్లాడి తన టేస్ట్ బెస్ట్ అని ప్రూవ్ చేసుకుంది. గతంలో మేజర్, గూఢచారి, కల్కి సినిమాల్లో మెప్పించిన శోభితా బాలీవుడ్ లో పలు సినిమాల్లో నటించింది. ప్రస్తుతం శోభిత గూఢచారి2లో నటిస్తోంది

# రోషన్ 'ఛాంపియన్' గ్లింప్స్..

టాలీవుడ్ యంగ్ హీరో రోషన్ తన మూడో చిత్రంగా 'ఛాంపియన్' అనే ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌లో నటిస్తున్నాడు. వైజయంతీ మూవీస్, స్వప్న సినిమాస్, జీ స్టూడియోస్ సమర్పణలో వస్తున్న ఈ చిత్రం స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కుతోంది. ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహిస్తుండగా, మిక్కీ జే మేయర్ సంగీతాన్ని అందిస్తున్నాడు. రోషన్ పుట్టినరోజు సందర్భంగా 'ఛాంపియన్' గ్లింప్స్‌ను విడుదల చేయగా, ఇది సినిమాపై అంచనాలను రెట్టింపు చేసింది. గ్లింప్స్‌లో బాల్ తన్నే షాట్‌తోనే కథలోని ప్రధాన విషయాన్ని హింట్ ఇచ్చారు. మట్టిలో తడిసిన రక్తపు కాళ్లతో బాల్‌ను తన్నుతున్న హీరో.. ఆ క్షణంలోనే ఒక విప్లవం మొదలైనట్టు అనిపిస్తోంది. హార్స్ రైడింగ్, అధికారుల బ్యాక్‌డ్రాప్.. ఇది కేవలం ఫుట్‌బాల్ గేమ్ మాత్రమే కాదని, పాత కాలం నాటి ఏదో గొప్ప విషయాన్ని హైలెట్ చేయనున్నట్లు అర్థమవుతుంది. కొంత మంది గుఱ్ఱస్వారులు ముందుకు దూసుకెళ్తున్న సన్నివేశం ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ షాట్ చూస్తుంటే, బ్రిటిష్ కాలం నాటి కథ అనిపిస్తోంది. రోషన్ లుక్ రఫ్ అండ్ టఫ్‌గా ఉండగా, అతని హావభావాలు గట్టిగా పోరాడే ఒక ఫైటర్‌ను గుర్తు చేస్తున్నాయి. టీజర్‌లో మరో హైలైట్ హీరో దూకుడు.. కాలితో తన్నుతూ వెళ్లే స్టంట్ ఒక పవర్‌ఫుల్ సీన్‌లా నిలిచింది. రొషన్ ఇప్పటి వరకు చేసిన పాత్రలకు పూర్తిగా భిన్నంగా ఇందులో కనిపిస్తున్నాడు. అతని హావభావాలు మ్యూజిక్, విజువల్స్‌కి పూర్తిగా సరిపోవడం స్పష్టంగా కనిపిస్తోంది. మిక్కీ జే మేయర్ సంగీతం ఈ గ్లింప్స్‌లో మరో ప్లస్. బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కథనం ఎమోషన్‌ను మలచడానికి బాగా ఉపయోగపడేలా ఉంది. విజువల్స్‌కు తగ్గట్టుగా సౌండ్ డిజైన్, గ్రాండియర్ లుక్ సినిమాకు అదనపు ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఇదే విధంగా ఫుల్ లెంగ్త్ టీజర్ కూడా భారీగా ఉంటుందని ఈ చిన్న వీడియో ద్వారా అర్థమవుతోంది. ఫుట్‌బాల్ మాత్రమే కాదు, ఈ గేమ్ వెనుక ఉన్న కథ, హీరో పాత్ర, దేశభక్తితో కూడిన పోరాటం ఎలా ఉంటుందనేది త్వరలో క్లారిటీ రానుంది. మొత్తానికి 'ఛాంపియన్' గ్లింప్స్ ద్వారా ఈ సినిమా ప్రేక్షకుల్లో సరికొత్త ఆసక్తిని కలిగించిందనే చెప్పాలి.





# ఆకలితో రోడ్లపై తిరిగిన రోజులున్నాయ్: దర్శకుడు వంశీ



ఒక 'సితార' .. ఒక 'అన్వేషణ' .. ఒక 'లేడీస్ టైలర్' వంటి సినిమాలను ప్రేక్షకులు ఇప్పటికీ మరిచిపోలేదు. అందుకు కారణం వంశీ దర్శక ప్రతిభ అని చెప్పక తప్పదు. తక్కువ బడ్జెట్ లో నిర్మించిన ఆ సినిమాలు కథాకథనాల పరంగానే కాదు, మ్యూజికల్ హిట్ గా కూడా నిలిచాయి. తన కథలను .. పాటలను గోదావరి తీరంలో పరిగెత్తించిన వంశీని ఆ సినిమాలు ఒక ప్రత్యేకమైన స్థానంలో నిలబెట్టాయి. అలాంటి వంశీ ఇండస్ట్రీకి వచ్చి 50 ఏళ్లను పూర్తి చేసుకున్నారు. తాజాగా ఆయన ఏబీఎన్ వారికి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, తనకి సంబంధించిన అనేక విషయాలను గురించి ప్రస్తావించారు. "నా 50 ఏళ్ల కెరియర్ ను గురించి తలచుకుంటే, ఎలా మొదలైంది .. ఎలాంటి మలుపులు తిరిగింది నా కళ్లముందు కదులుతూ ఉంది. బ్రహ్మచారిగా ఉన్నప్పుడు కోడంబాకం రోడ్లపై ఆకలితో ఎలా తిరిగాననేది నాకు గుర్తుంది" అని అన్నారు. "నేను చేసిన సినిమాలలో 'సితార' నాకు మంచిపేరు తెచ్చిపెట్టింది. అలాంటి ఒక గొప్పకథ దగ్గర ఉంది. గతంలో నాతో హిట్ సినిమాలు చేసిన ఒక నిర్మాతకు ఆ కథను వినిపించాను. వాళ్లకు ఆ కథ చాలా బాగా నచ్చింది. మంచి హ్యూమర్ .. గొప్ప గొప్ప విజువల్స్ .. చక్కని సంగీతానికి అవకాశం ఉన్న కథ అది. ఆ కథను సినిమాగా చేస్తే తప్పకుండా మరో అద్భుతమవుతుందనే నమ్మకం ఉంది" అని అన్నారు. మరి ఆ ప్రాజెక్టు ఎప్పుడు పట్టాలెక్కుతుందనేది చూడాలి.

# శ్రియా వయసు తగ్గుతుందా ఏంటి?



2001లో 'ఇష్టం' సినిమాతో టాలీవుడ్‌లో శ్రియా సరన్ అడుగు పెట్టింది. మొదటి సినిమానే భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. అంతే కాకుండా నటనకు ఆస్కారం ఉన్న పాత్ర చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. ఇష్టం సినిమాతో టాలీవుడ్‌లో జెండా పాతిన శ్రియా వెనక్కి తిరిగి చూసుకునే అవకాశం రాలేదు. ఇష్టం సినిమా సూపర్ హిట్ కావడంతో వెంటనే స్టార్ హీరో నాగార్జున సినిమాలో నటించే అవకాశం దక్కించుకుంది. అప్పట్లో నాగార్జున సినిమాలో నటించే అవకాశం రావడం అనేది స్టార్ హీరోయిన్ కావడానికి దారి వంటిది అంటారు. అలా నాగార్జున నటించిన సంతోషం సినిమాలో సెకండ్ హీరోయిన్‌గా నటించినప్పటికీ ఎక్కువ గుర్తింపు ఈమెకే లభించింది. నాగార్జునతో సినిమా తర్వాత మరోసారి బాలకృష్ణతో సినిమాలో నటించింది. బాలకృష్ణ సూపర్ హిట్ బ్లాక్ బస్టర్ చెన్నకేశవ రెడ్డి సినిమాలో శ్రియా నటించింది. ఆ తర్వాత తరుణ్‌తో నువ్వే నువ్వే, ఉదయ్ కిరణ్ తో నీకు నేను నాకు నువ్వు, మెగాస్టార్ చిరంజీవితో ఠాగూర్ సినిమాలు చేసింది. ఇండస్ట్రీలో అడుగు పెట్టినప్పటి నుంచి వరుసగా మూడు సంవత్సరాలు వరుస విజయాలను సొంతం చేసుకుంది. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా అర డజను సినిమాలు వరుసగా ఈమెకు సక్సెస్‌ను తెచ్చి పెట్టడంతో దాదాపు రెండు దశాబ్దాల పాటు సినిమా ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్‌గా నిలిచింది. తెలుగులోనే కాకుండా హిందీ, తమిళ్, ఇంగ్లీష్ సినిమాలోనూ శ్రియా నటించిన విషయం తెల్సిందే.



# రాజా సాబ్ ఆడియన్స్ కు రేర్ ఎక్స్ పీరియన్స్..

రెబల్ స్టార్ ప్రభాస్ మారుతి కాంబినేషన్ లో వస్తున్న సినిమా రాజా సాబ్. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తున్న ఈ సినిమాలో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ హీరోయిన్ గా నటిస్తున్నారు. ఈ సినిమాకు థమన్ మ్యూజిక్ అందిస్తున్నారు. థ్రిల్లర్ జోనర్ లో వస్తున్న ఈ సినిమా విషయంలో మేకర్స్ ప్లానింగ్ అంతా ఒక రేంజ్ లో ఉంది. ఐతే స్టార్ సినిమాల్లో థ్రిల్లర్ జోనర్ సినిమాలు చాలా అరుదు. అందులోనూ ప్రభాస్ లాంటి స్టార్ తో ఇలాంటి అటెంప్ట్ నెవర్ బిఫోర్ అని చెప్పొచ్చు. ఇప్పటివరకు రాజా సాబ్ సినిమా నుంచి కేవలం ప్రభాస్ ఎంట్రీ తో పాటు మోషన్ పోస్టర్ మాత్రమే వచ్చాయి. సినిమా నుంచి టీజర్ కోసం ఫ్యాన్స్ ఎంతగానో ఎదురుచూస్తున్నారు. ఐతే రాజా సాబ్ సినిమా నుంచి లేటెస్ట్ గా వస్తున్న టాక్ ఏంటంటే ఇది ఆడియన్స్ కు ఒక రేర్ ఎక్స్ పీరియన్స్ అందిస్తుందని అంటున్నారు. రెగ్యులర్ థ్రిల్లర్ కథలు, సినిమాలకు భిన్నంగా ఈ సినిమా నెక్స్ట్ లెవెల్ లో ఉండబోతుందని తెలుస్తుంది. థ్రిల్లర్ సినిమా అనగానే భయ పెట్టడం నవ్వించడం ఉంటాయి ఐతే ఈ సినిమాలో ఆ రెండిటితో పాటు ఆడియన్స్ కు ఒక కొత్త ఎక్స్ పీరియన్స్ కూడా ఫీల్ అయ్యే ఛాన్స్ ఉంటుందట. పాన్ ఇండియాలో భారీ క్రేజ్ ఉన్న ప్రభాస్ ఇలాంటి కథను ఎంపిక చేసుకోవడమే పెద్ద సాహసం అనిపించేలా ఈ సినిమా ఉంటుందని తెలుస్తుంది. సినిమాను అసలైతే ఈ సమ్మర్ కి తీసుకు రావాలని అనుకున్నారు కానీ కుదరలేదు.

# వసంతాలకు తొలి వేదిక హోలీ..

వసంతానికి తొలి వేడుక
శీతల కాలానికి వీడ్కోలు
పలుకుతూ
దహన కాంతుల వెలుగులతో
కామపు వాంఛను దహించే
కాళికా...

ఆకాశంలో హరివిల్లు
కురిపించే
నింగిపై సప్తవర్ణాల వర్షపు
చినుకులు
ఇంటి ముందర ఇంద్రధనస్సు
వాలింది
ఆనందంతో పొంగే రంగులు
అంటిన తనువు...

కాలానికి పూసిన రంగుల
పువ్వులు
భూమాతకు అలంకరించి
ఆనందించే
వనంలో కోయిల కొత్త రాగం
అందుకొని
స్వాగతం పలికే నవ
వసంతానికి..

జీవన ప్రయాణం
సాగించేందుకు
కాలం వర్ణ శోభితంగా
ఉండేందుకు
తనువుపై ప్రతి రంగు
పరవశిస్తుంది
మనిషికి సప్తవర్ణాల
సంబరాన్ని అందిస్తుంది..

సంస్కృతి సాంప్రదాయాలకు
పసుపు వర్ణం
నిర్మలమైన మనసుకు తెల్లటి
వర్ణం
విప్లవాల వేదిక శంఖం
పూరించి ఎర్రటి రంగు
ఆనంద వేదికల వసంతమే
హోలీ పర్వం..

భారతదేశ చరిత్ర నిదర్శనం
హోలీ
దేశ ఐక్యతకు ప్రతీకగా
నిలిచిన రంగోలి
చిన్న పెద్ద కలిసి ఆడుకొనే
ఆనందాల కేలి
లోక కళ్యాణం సూచించే
హోలీ పరమార్థం..

కొప్పుల ప్రసాద్
నంద్యాల
988506623

### భారతీయ సంస్కృతిలో అనేక పండుగలు

# హోలీపండగకు ప్రత్యేక స్థానం

హైదరాబాద్,మార్చి13(ఆర్ఎన్ఎ):
హోలీ పండుగ భారతీయ సంస్కృతిలో ప్రత్యేకమైన స్థానం కలిగి ఉంది. ఇది రంగుల పండుగ మాత్రమే కాకుండా.. అనేక పురాణ కథలతో ముడిపడి ఉంది. కామదహనం, హోళికా దహనం, రాధాకృష్ణుల రంగుల ఆటలు ఈ పండుగకు ప్రాముఖ్యతను పెంచాయి. హోలీ సామాజిక ఐక్యత, ఆనందం, సంప్రదాయాలను వ్యక్తపరిచే పండుగగా నిలుస్తుంది. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే పండుగల్లో మరో ముఖ్యమైన పండుగ. హోలీ అంటే రంగుల పండుగ. ఫాల్గుణ మాసం శుక్లపక్ష పౌర్ణమి నాడు హోలీ పండుగను జరుపుకుంటారు. పౌర్ణమి రాత్రి హోలికా దహనం చేస్తారు. మరునా ఒకరిపై ఒకరు రంగులు జల్లుకుంటూ ఉత్సాహంగా హోలీ వేడుకలను ఆస్వాదిస్తారు. దీనిని ధూలేడి పండుగ అని అంటారు. హోలీ పండుగ అంటేనే ఉత్సాహభరితమైన పండుగ. 'రంగుల పండుగ'. చిన్నా పెద్దా అంతా దేశవ్యాప్తంగా ఎంతో ఘనంగా జరుపుకునే పండుగల్లో హోలీ కూడా. వసంతం రాకను తెలియ చెప్పే పండుగ. భారతదేశం వ్యాప్తంగా హోలీని గొప్పగా జరుపుకుంటారు. ఒక్కోప్రాంతంలో ఒక్కోలా దీనిని చేసుకుంటారు. శ్రీకృష్ణుని జన్మస్థలమైన మధుర, బృందావనంలో హోలీకి ప్రత్యేక ప్రాధన్యత ఉంది. ప్రధానంగా అన్ని చోట్ల రంగులతో వేడుక చేసుకుంటారు.హోలీ రోజున ఒకరిపై ఒకరు రంగులు చల్లుకోవడం తెలిసిందే. హోలీ రోజు రంగులను అందరు చల్లుకోరు. ముఖ్యంగా సోదర బంధం కలిగిన వారు ఒకరికొకరు చల్లుకోరు, తోడబుట్టిన వారిపై రంగులు చల్లరు. ఈ రంగు చల్లడం అనేది బావా



మరదల్లు, వరస అయ్యే వారితోనే రంగులాట ఆడతారు. అయితే స్నేహితులకు, పరిచయం లేని వారికి కూడా ఈ రంగులు చల్లవచ్చు. పర్యావరణానికి, మన చర్మానికి ఎలాంటి హాని జరగకుండా ఉండాలంటే సేంద్రీయ, సహజమైన రంగులు ఎంచుకోవడం ఉత్తమం. అలాగే స్నేహితులతో హోలీ ఆడేటపుడు అప్రమత్తంగా ఉండాలి. హోలీ పండుగ వస్తోందంటే చాలు దేశవ్యాప్తంగా చిన్నా పెద్ద తేడా లేకుండా అందరూ రంగుల్లో మునిగి తేలుతూ పేద, ధనిక తారతమ్యం లేకుండా ఉత్సాహంగా ఈ వేడుకను జరుపుకుంటారు. భిన్న మతాలు, ప్రాం తాలు, భాషలు మాట్లాడే వారితో భిన్నత్వం లో ఏకత్వంలా కనిపించేభాగ్యనగరంలో ఈ వేడుకను నూతనోత్సాహంతో జరుపుకోవడం విశేషం.హిందూ పంచాంగం ప్రకారం ప్రతీ ఏడాది పాల్గుణ మాసంలో పౌర్ణమి రోజున హోలీ వస్తుంది. ఈ ఏడాది మార్చి 14న వచ్చింది. అయితే సత్య యుగం నుంచి జరుపుతున్నారు. ఈ సమయంలో కాముని దహనం, డోలికోత్సవం వేడుకలను కూడా జరుపుకొంటారు. ఈ పండుగ చలికాలానికి వీడ్కోలు చెప్పే వసంత రుతువు ప్రారంభాన్ని సూచిస్తుంది.పౌర్ణమి తిథినాడు పశ్చిమ బెంగాల్లో హోలీ రోజు శ్రీకృష్ణుడి విగ్రహాన్ని ఊయలలో ఉంచి డోలికోత్సవం నిర్వహిస్తారు. హిరణ్యకశిపుడు ప్రహ్లాదుడిని ఎలాగైన చంపాలని సోదరి హోలికను పంపుతాడు. ప్రహ్లాదుడిని ఒడిలో కూర్చొబెట్టుకుని మంటల్లో దూకుతుంది. ఆ సమయంలో ప్రహ్లాదుడు విష్ణు నామ స్మరణలో ఉన్నందున ప్రహ్లాదుడికి ఏమి కాదు, కానీ హోలిక మాత్రం మంటల్లో కాలి బూడిద అవుతుంది. ఇలా చెడు అంతానికి సంకేతంగా కామదహనంగా హోలీ నిర్వహిస్తారు. హోలీ రోజున రంగులు పూసుకోవడంతో బంధుత్వాలను, స్నేహాలను మరింత దగ్గర చేస్తుంది. హిందూ పురాణాల ప్రకారం కృష్ణుడు గోపికలతో కలిసి బృందావనంలోని పువ్వులు, రంగులతో ఈ ఉత్సావాన్ని జరుపుకున్నట్లు పెద్దలు చెబుతారు. ఇలా రంగులు, పువ్వులు ఒకరిపై ఒకరు చల్లుకోవడం వలన స్నేహబంధాలు, ప్రేమ, సౌభాగ్యాలు పెరుగుతాయని చాలా మంది నమ్మకం.అయితే ఈ రంగుల పండుగలో వినోదాలతో పాటు ఆనందమయ హోలీ జరుపుకోవాలంటే కొన్ని విషయాల్లో జాగ్రత్తలతో పాటు అప్రమత్తత అవసరమని వైద్యులు చెబుతున్నారు. ఈ నెల 14 హోలీ సందర్భంగా సెలవు దినం కావడం మరుసటి రోజు శనివారం ఆదివారం కావడంతో హోలీతో పాటు మూడు రోజులు తమ సొంత ఊర్లలో ఆనందగా గడిపేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. దీంతో బస్సులు, రైళ్ళకు టికెట్లకు రద్దీ పెరిగింది. మరి కొందరు సొంత వాహనాల ద్వార ఊర్లకు సిద్ధమౌతుంటే మరి కొందరు ప్రైవేటు వాహనాలను అ÷-దదెకు తీసుకుని ఊర్లకు వెళ్లేందుకు సిద్ధ పడుతున్నారు.

# రంగోలి...హోలీ

## శతాబ్దాలుగా సాగుతున్న హిందువుల వేడుక



**హోలీ అంటే రంగులు చల్లుకునే పండుగ కాదు. కానీ ప్రస్తుతకాలంలో రంగుల పండుగగా స్థిరపడింది. ఈ పండుగమహాభారతకాలం నుంచే వాడుకలో ఉంది. "హోలీక" అను రాక్షసదేవత బ్రహ్మ సృష్టించిన రావణ బ్రహ్మ సోదరి. ఈ హోలికనుఅందరూ దేవతగా కులదైవంగా పూజించేవారు. సంతానంలేనివారు ఈమెను పూజిస్తే సంతానవంతులవుతారుని ప్రశస్తి. ఈహోలీ పండుగ నేపథ్యంలో అందుకు సంబంధించి.. ప్రాచుర్యంలోఉన్న పలు కథనాలు గురించి సవివరంగా తెలుసుకుందామా..!.**

అదిలాబాద్ బ్యూరో
మార్చి 13( రిపబ్లిక్ న్యూస్) :
మహాభారతకాలంలో "బృహద్రథుడు" అను ఒకరాజు ఉండేవాడు. ఆరాజులకు ఇరువురు భార్యలు. వారికి సంతానం లేకపోవుటచే హోలికనుపూజించమని చెప్పారట. వారు హోలికారాక్షసి బొమ్మను గోడపైచిత్రించుకుని పూజలు చేశారట. వారు చేసిన పూజలు ఫలించి వారికిఒక పండు లభించింది. ఇరువురు భార్యలు ఉన్నారు కనుక వారు ఆపండును రెండు భాగములుగా చేసి భుజించారట. దాంతో వారికి సగం-సగం శరీరభాగాలతో శిశువులు కలిగారట. వారు అలా శిశువులనుచూసి తట్టుకొనలేక ఆ రెండు శరీర భాగములు సంధిచేసి (అనగాఅతికించి) ఒక్క ఆకారంగా చేశారట. ఆ శరీరమే జరాసంధుడు
ఎప్పటి నుంచి జరుపుకుంటున్నారంటే..ఈ హోలీ పండుగను సత్యయుగం నుంచి జరుపుకుంటున్నట్లుపురాణాలు చెబుతున్నాయి. 'హోలీ' అంటే 'అగ్నిపునీత' అని అర్థం.
ఈపండుగ ప్రతి ఏడాది ఫాల్గుణమాసం పౌర్ణమిరోజున వస్తుంది. కనుక ఈపండుగను 'హోలీ', కాముని పున్నమి', 'డోలికో త్సవం' అని రకరకాలుగాపిలుస్తారు.
హోలీ అంటే అసలు తత్వం మరచిపోయి కాలాను గుణంగారంగులపండుగగా జరుపుకునే ఆనవాయితీకి ప్రజలందరూఅలవాటుపడ్డారు. కానీ భారతీయ సాంప్రదాయంలో ఈ పండుగ అసలుప్రాశస్త్యం తెలుసుకుందాం. దీనికి పురాణాల ప్రకారం ఒక కథ బాగాప్రచారంలో ఉంది. 'హిరణ్యకశివుడు' రాక్షసరాజు, అతని కుమారుడుప్రహ్లాదుడు. హిరణ్యకశిపుడు కొడుకు విద్య కొరకు ఆచార్యుల వద్దకుపంపుతాడు. కానీ అక్కడ ప్రహ్లాదుడు హరినామ స్మరణతోనే తన తోటి విద్యార్థులతోవిద్యను అభ్యసించుచూ హరిభక్తిలో లీనమవుతాడు. అది తెలిసినఅతని తండ్రి హిరణ్యకశిపుడు తన పుత్రుని బ్రతిమిలాడి, బుజ్జగించిహరిభక్తిని విడనాడమని నచ్చచెప్పి చూస్తాడు. కానీ ప్రహ్లాదుడుహరినామస్మరణే జీవిత పరమార్థమని చెప్పి తండ్రిమాటను ఖతరుచేయడు. ఇక్కడ హిరణ్యకశిపుడు హరివైరి.కనుక హరిని సేవించే తన కుమారుడిని తనకు శతృవుగా భావించిప్రహ్లాదుని అంత మొందించాలని నిర్ణయించుకుంటాడు. ఆ ఉద్దేశ్యంతోనేతన సేవకులను పిలిచి పిల్లవాడిని వారికి అప్పగించి ఏనుగులతోతొక్కించడం. లోయలో పడ చేయడం, పాములతో కరిపించడం వంటిదారుణాలు చేయిస్తాడు. కానీ ఆ సమయంలో కూడా హరిభక్తివీడక'నారాయణ' నామస్మరణచేస్తూ ఉంటాడు ప్రహ్లాదుడు. దీంతోప్రహ్లాదుడికి విష్ణు మహిమ వలన అతనికి ఎటువంటి బాధ కలుగదు.

### హోలికాదహనం ఎందుకంటే..

తనసోదరిహోలికనుఅది గమనించిన హిరణ్యకశిపుడుపిలిపిలిపిస్తాడు. ఎందుకంటే హోలికకు వరప్రభావం వలన ఆమె వద్ద ఒకశాలువ' ఉంటుంది. ఆ శాలువ ఆమె ఒంటిమీద ఉన్నంతవరకుమంటలు ఆమెను అంటుకోవు. అందువలన హిరణ్యక శిపుడు తనచెల్లితో ఇలా చెబుతాడు.
"అమ్మా! హోళికా! నీవు నీ మేనల్లుడిని ఒడిలో కూర్చుండబెట్టుకునిచితిమీద కూర్చో! నీవు శాలువా కప్పుకో. నీకు మంటలు అంటవు.ప్రహ్లాదుడు కాలి బూడిదవుతాడు అని చెబుతాడు. ఆమె అన్న చెప్పినట్లుగా చితి పేర్చుకుని ప్రహ్లాదుని తన ఒడిలో కూర్చుండ బెట్టుకుని,తాను మాత్రం శాలువాను కప్పుకుని చితికి నిప్పు పెట్టుమంటుంది.
భయపడకుండాఅత్త ఒడిలో కూర్చున్న ప్రహ్లాదుడు ఏమీనారాయణనామ స్మరణ చేస్తూ ఉంటాడు. విష్ణువు తన మాయచేహోలిక శరీరంపై ఉన్న శాలువను ప్రహ్లాదుని శరీరం మీదకి వచ్చినట్లుచేస్తాడు. అప్పుడు హోలిక బూడిద అవుతుంది. ప్రహ్లాదుడు క్షేమంగాబయటకు వస్తాడు.
అత్త ఒడిలో కూర్చున్న ప్రహ్లాదుడు ఏమీ భయపడకుండానారాయణనామ స్మరణ చేస్తూ ఉంటాడు. విష్ణువు తన మాయచేహోలిక శరీరంపై ఉన్న శాలువను ప్రహ్లాదుని శరీరం మీదకి వచ్చినట్లుచేస్తాడు. అప్పుడు హోలిక బూడిద అవుతుంది. ప్రహ్లాదుడు క్షేమంగాబయటకు వస్తాడు.
ఆ రోజు హోలిక దహనం కావడంతో.. ఈనాటికీ చాలా ప్రదేశాలలో ఊరిమధ్యలో పాత కర్రలతో మంటలు పెట్టి 'హోలికాదహనం' అనిజరుపుకుంటారు. రాక్షసుల పరాక్రమం ఆ రోజుతో అంతమైందన్నసంతోషంలో జరుపుకొనే పండుగ ఇది.కాముని పున్నమి అని ఎందుకంటారంటే..మరొకగాథ ప్రకారం.. తారకాసురుడనే రాక్షసుడు బ్రహ్మచే వరం పొంది..మదగర్వంతో దేవతలను బాధించుతూ ఉండేవాడు. ఆ బాధలుతట్టుకొనలేక దేవతలు విష్ణుమూర్తిని ఆశ్రయించగా అప్పుడు విష్ణుమూర్తిఇలా చెబుతాడు. తారకాసురుడు శివుని కుమారుని చేతిలోనే మరణంపొందేటట్లు వరం పొందాడు. కానీ శివుడేమో విరాగిలా స్మశానాలలోతిరుగుతూ ఉంటాడు. కనుక ఎలా గైనా హిమవంతుని వద్దకు వెళ్ళిప్రార్థించి పార్వతిని ఒప్పించి శివకల్యాణం జరిగేటట్లు చూడమని చెబుతాడు.
విరాగిగా మారిన శివునిలో కోరికలు కలిగించడానికి అతనివద్దకుమన్మథుడుని పంపుతారు ఋషులు. శివునిపై మన్మథుడు కామమునుప్రేరేపించే పూలబాణం వేయించుతారు. ఆ బాణ ప్రభావం శివునిలోశారీరక వికారమును కలిగించగా.. ఆయన కోపంలో మన్మథుడునిచూశాడు. ఆ సమయానికి మన్మథుడు ఇంకా పూలబాణం చేతిలోపట్టుకునే ఉండటం గమనించి పట్టరాని కోపంతో తన మూడవకన్నుతెరుస్తాడు.
ఏడురంగుల కాంతితో మిళితమైన ఆ భగభగ మంటలధాటికిమన్మథుడు భస్మమైపోతాడు. అది గమనించిన మన్మథుని భార్యరతీదేవి శివుడిని ప్రార్థించగా కామదేవుడైన మన్మథుడుని తిరిగిబతికించాడు. కానీ భౌతికంగా కనిపించడని, భౌతికకాయం కంటేనిజమైన ఉద్రేకపూరితమయిన ప్రేమ ఆధ్యాత్మికతను తెలియజేసేమానసిక ప్రతిరూపంగా మాత్రమే కనిపిస్తాడని తెలియజేస్తాడు. ఆఏడురంగుల మంటలకు గుర్తుగా రంగుల పండుగలా ఈ హోలీనిజరుపుకుంటారు.

### రంగులు ఎందుకు పులుముకుంటారంటే..

శ్రీ కృష్ణునికి సంబంధించిన మరొక విషయంకూడా ఈ హోలీ పండుగకుసంబంధించింది. బాలకృష్ణుని ఫాల్గుణమాసం పౌర్ణమిరోజునే ఊయలలోవేసినట్లు పురాణాలు తెలుపుతున్నాయి. అందువలన పశ్చిమబెంగాల్లోఈ పండుగరోజున శ్రీకృష్ణుని ప్రతిమను ఊయలలోని వేసి 'డోలోత్సవం'జరుపుతారు. అందుకనే డోలికోత్సవం అనే పేరు కూడా వచ్చింది. ఈహోలీ పండుగరోజున యవ్వనంలో ఉన్న కృష్ణుడు గోపికలతో రాధతోకలసి రంగురంగుల పువ్వులతో ఆటలాడాడట.
కృష్ణుడు పెరిగిన మధుర, బృందావనంలో 16 రోజుల పాటు ఈపండుగను ఘనంగా జరుపుకుంటారు. "రంగ పంచమి" రోజునశ్రీకృష్ణునికి రాధపై ఉన్న ప్రేమను కొనియాడతారు. తల్లి యశోదతోశ్రీకృష్ణుడు తన శరీరం నీలివర్ణం, రాధ శరీరం ఎరుపు వర్ణం గురించిఫిర్యాదుచేశాడట. అందుకని కృష్ణుని తల్లి యశోద రాధ ముఖానికిరంగులు పూసిందట. అందువలన అందరూ హోలీ పండుగ రోజునరంగులు పులుముకుంటారని పురాణ వచనం.
పూరీ జగన్నాధ్ జగన్నాథుడి ఆలయంలో కృష్ణుడు, రాధ విగ్రహాలుఉంచి ప్రత్యేక పూజలు జరిపి అత్యంత ఆనందంతో వేడుకలుజరుపుకుంటారు. మహారాష్ట్రలో హోలిక దిష్టిబొమ్మను దహనం చేసి,వీధులలో ఉదయం నుంచి సాయంత్రం వరకు మంటలు వేస్తారు.కాశ్మీరులో సైనికులు రంగు రంగుల నీళ్ళను చల్లుకుంటూ పండుగనుజరుపుకుంటారు. ఒకసారి కృష్ణుడు రాధ గ్రామానికి వచ్చి అక్కడగోపికలను ఆటపట్టించాడట. అది తప్పుగా భావించిన ఆ గ్రామ ప్రజలుకర్రలతో కృష్ణయ్యను వెంబడించారట. అప్పటినుండి హోలీ పండుగను'లార్మోర్' అనే పేరుతో జరుపుకుంటారు.

### కవుల మాట్లలో హోలీ ..

"విలాసానాం సృష్టికర్రీ హోలికా పూర్ణిమా సదా"కాళిదాస మహాకవి ఈ హోలీ పండుగను వర్ణించుచూ సూర్యకాంతిలోనిఏడురంగుల కలయిక హోలీ అన్నాడట. రంగులు అంటే రాగరంజితభావానలు అని అర్థం.
అల్లసాని పెద్దన పౌర్ణమి వెన్నెల గురించి ఇలా అన్నాడు-"వెలగడిమినాడి వెన్నెల అలవడునేగాది బోయెన అమవస నిశితిన్" అంటేపౌర్ణమినాటి వెన్నెలను విడిచి బెట్టకుండా గాదెలలో దాచి ఉంచిఅమావాస్యవరకు కూడా వెలుగునుంచుకోవాలని... అలాగే జీవితంలోపండుగల ద్వారా మనం పొందే ఆనందం, మానసిక ఆనందంగామలచుకోవాలని పెద్దనగారి ఉద్దేశ్యం. ఏదీఏమైనా మన భారతీయపండుగలు గొప్ప ఆధ్యాత్మికత తోపాటు ఆరోగ్యాన్ని ఆహ్లాదాన్నిఅందిస్తాయనడంలో అతిశయోక్తి లేదు కదా..!.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com